హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం
హైదరాబాదు
బుధవారం
6-4-1977

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటము 64
సంచిక 6
పుటలు 6
వెల 30 పైసలు



రామగుండం-నిజామాబాద్ బ్రాడ్‌గేజి సర్వే ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 రామగుండం నుంచి నిజామాబాదుకు 160 కిలో మీటర్ల బ్రాడ్‌గేజి మార్గం నిర్మాణానికి సర్వేకు కేంద్రం ఆమోదించిందని రైల్వే మంత్రి శ్రీ మధూ దండావతే లోక్‌సభలో శ్రీ పి రాజగోపాల్ నాయుడుకు చెప్పారు సర్వే ప్రారంభ మైందనీ, యీ పని పూర్తి అయిన తరువాత రైలు మార్గం నిర్మాణాన్ని గురించి పరిశీలించటం జరుగుతుందని మంత్రి తెలియ జేశారు

ఈరైలుమార్గాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేసింది రాష్ట్రప్రభుత్వం సిఫార్సు చేసిన యింకొక రైలు మార్గం నడికుడి—పిడుగురాళ్ళ బ్రాడ్‌గేజి మార్గం యిదివరకే ఆమోదించబడింది

మొదటి దశలో 74 కిలో మీటర్ల బీబీ నగర్—నల్గొండ సెక్షన్ నిర్మాణం చేపట్టటం జరిగింది.

జపాన్ ఆటగానికి ప్రపంచ టేబుల్ టెన్నిస్ బిరుదు

బర్మింగ్‌హామ్, ఏప్రిల్ 6 ఇక్కడ జరుగుతున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో ఆసియాకు చెందిన 30 ఏళ్ళ మిట్సురూ క్యోకో, చైనా అగ్రశ్రేణి క్రీడాకారుడు కువోయిహో పోస్ వోడించి పురుషుల సింగిల్స్ బిరుదును కైవసం చేసుకున్నారు (17—21, 21—9, 21—19, 21—13).

అంతా తనకు తెలుసునని అనుకోవటమే శ్రీమతి గాంధీ చేసిన తప్పు: శ్రీ మురార్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: తన ప్రభుత్వం నిబంధ విధానాన్ని కొనసాగిస్తుందని ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ చెప్పారు. ఈ విధానాన్ని గురించి సందేహం లేదనీ, కాని కొన్ని కొన్ని సమయాల్లో యీపంథా నుంచి మళ్లి పోవటం జరిగిందనీ అయినా అలాంటి సందర్భాలు బుద్ధిపూర్వకమైనవి కావనీ ప్రధానమంత్రి వివరించారు. అలాంటిని తటస్థించకుండా ప్రయత్నిస్తామన్నారు.

పార్లమెంటులో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి చేసిన ప్రసంగానికి కృతజ్ఞత తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగినచర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ వారి నుద్దేశించి కొన్ని విమర్శలు చేశారు.

ప్రతిపక్షంలో కూర్పోటం వల్ల గూడా ప్రయోజనం వుందని చెపుతూ ఆత్మ పరిశీలన అవసరమైనదిగా ఆయన వారికి సలహా యిచ్చారు.

జనతా పార్టీ సమైక్యంగా వుంటుందనీ, దాని విచ్ఛిత్తిని గురించి కాంగ్రెస్ వారికోర్కెలు పలించనీ ఆయన స్పష్టం చేశారు.

ప్రతిపక్షం సోష్టవమైన విమర్శ చేయటం బాగుంటుందని చెపుతూ ఇతరులనుంచి నేర్చుకొనవలసిన అవసరం లేనంత తెలివిగలవారు ఎవరూ లేరు. మనుకటి ప్రభుత్వం నేను చెప్పటానికి అనుమతిస్తే అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి చేసిన తప్పు అదే.

"లక్ష్యాలు ఎంత ముఖ్యమైనవో లక్ష్య సాధన మార్గాలు గూడా నా ప్రభుత్వానికి అంతముఖ్యమైనవి. ఈ మార్గాలు పరిశుద్ధ మైనవిగా వుంటేతప్ప ఏదీ సాధించలేము" అన్నారు. ఈ దేశాన్ని అణచి వుంచటం ఎవరికీ సాధ్యంకాదని ఎన్నో సంవత్సరాలుగా నేను నమ్ముతున్నాను. ఇది ఉచ్ఛస్థితికితీసికపోయి సుఖంగా వుండటం తథ్యం. మహాత్మాగాంధి కలలు గన్న రామరాజ్యాన్ని వ్యవస్థాపన చేసు కొంటుంది" అని శ్రీ మురార్జీ చెప్పారు.

శ్రీ దేశాయ్ అర్ధగంటసేపు ప్రసంగించారు.

ప్రముఖ బాస్కెట్‌బాల్ ఆటగాని హత్య

కలకత్తా, ఏప్రిల్ 6 : ప్రముఖ బాస్కెట్ బాల్ ఆటగాడు జస్వంతసింగ్‌ను తోటి బాస్కెట్ బాల్ ఆటగాడు హిమాద్రిదత్తా కత్తితో పొడిచి హత్య చేశాడు.

దత్తాను అరెస్టు చేసి వీడ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ చక్రవర్తి ముందు హాజరు పరచగా ఏప్రిల్ 8 వరకు నిందితుని పోలీసు నిర్బంధంలో వుంచవలసినదిగా ఉత్తరువు చేశారు.

జస్వంతసింగ్ హత్యను ఖండిస్తూ, పశ్చిమ బెంగాల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అవసరంగా జరిపిన సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సర్వాపురంవద్ద చమురు త్రవ్వకానికి సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : చమురు, సహజ ఇంధన వాయువుల సంఘం గోదావరి పరివాహ ప్రాంతంలో నిర్వహించిన సర్వేలు నర్సాపురం వద్ద చమురు త్రవ్వకానికి స్థలాన్ని నిర్దేశించటానికి దారి తీశాయని కేంద్ర పెట్రోలియమ్ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణా లోక్‌సభలో శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు సమాధానం చెప్పారు. నరసాపురం వద్ద త్రవ్వకపు పని ప్రారంభించటానికి సన్నాహాలను చేపట్టటం జరిగిందని ఆయన తెలిపారు.

చమురు సహజ ఇంధన వాయువుల సంఘం, గోదావరీ పరివాహ ప్రాంతంలో యింతకుముందు రెండు తరుణాలలో సర్వేలు నిర్వహించినట్లు మంత్రి వెల్లడించారు.

గాలివానలో ముగ్గురి మరణం

గౌహతి, ఏప్రిల్ 6: ఇక్కడకు సమీపంలోని హైలకండి సబ్ డివిజన్‌లో గాలివాన కారణంగా ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో 30 మందికి గాయాలు తగిలాయి. అందులో ముగ్గురు ప్రమాద పరిస్థితిలో వున్నట్టు తెలుస్తున్నది.

ఈ గాలివాన బంగ్లాదేశ్ సరిహద్దులలో ఉద్భవితంగా వచ్చింది. అస్సాంలోని కచార్ జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లింది. గాలితో కూడిన కుంభ వర్షం వల్ల 50 ఇళ్లు కూలిపోయాయి. చెట్లు పడిపోయాయి.

ప్రజలను ఆగ్రహపరచిన కాంగ్రెసు విధానాలపై చవాన్ సంజాయిషీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: సరికొత్త భారతదేశ నిర్మాణానికి కాంగ్రెసు పార్టీ విశాలమైన దృక్పథంలో సమైక్యంగా కృషి చేస్తుందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ హామీ యిచ్చారు.

ఆకాశవాణిలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "గత కొద్ది సంవత్సరాలుగా ఈదేశంలో భయోత్పాతము అలజడి లేచింది. ఇప్పుడైనా మనం సుప్రభాతంతో సమైక్యంగా కలసి పనిచేద్దాం. ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరమైన చైతన్యానికి అభివృద్ధికి దోహదం చేద్దాం. అన్ని రంగాలలోను వ్యక్తుల అభివృద్ధికి కలసి కట్టుగా పని చేద్దాం.

'అత్యవసర పరిస్థితి, ఎన్నికల పర్యవసానం కాంగ్రెసు పార్టీ రుచిచూసింది' కాని, ఒక్క ఉదంతం చిరకాలంగా దేశానికి కాంగ్రెసు ప్రభుత్వం సేవను గంగలో కలిపేదిగా వుండకూడదు.

'భారత జాతీయకాంగ్రెసు ఈనాటిదికాదు. గత శతాబ్దం చివరినుంచి ఈ పార్టీ సేవ ప్రజలకు కరతలా మలకమే. ఈ కాంగ్రెసు జాతీయ ఉద్యమానికి మార్గం ఏర్పరచడమే కాకుండా, ముప్పై ఆర్నెళ్లదేశంలో పటిష్టమైన ప్రభుత్వాన్నిఏర్పాటు చేసిన నిజం మరచిపోకూడదు. ఈ మధ్య కాలంలో 5 ప్రధాన ఎన్నికలలో విజయం సంపాదించింది. అనేక రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించింది,

'లోక్‌సభలో ఈ సారి కాంగ్రెసు మెజారిటీ పోగొట్టుకున్నది. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు విజయం సాధించింది. దేశం మొత్తం మీద మెజారిటీకొత్తపార్టీ జనతాకు లభించింది. ఇది ప్రజానిర్ణయం. ఈ నిర్ణయాన్ని మేము తలపెస్తాము. ప్రజాస్వామ్యాన్ని అభిలషించే ఎవరయినా కొత్త పార్టీని అభినందిస్తారు. అలాగే నాయకుడు మురార్జీ దేశాయ్‌కి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాము. ఇటీవల ఎన్నికలు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలకొని వున్నదని నిరూపించాయి. భారత ప్రజలు అద్భుతమైన రాజకీయ విజ్ఞత, పరిపక్వత ప్రదర్శించారు. ఎ పార్టి గెలిచిందీ అని ఆలోచించకుండా ఇటువంటి నిర్ణయాన్ని అంతా హర్షించి తీరాలి. ఇది దేశానికి ప్రజలకు గర్వ కారణం.

'ఈ ఎన్నికల తీర్పు భావితరానికి తగు గుణపాఠంగా వుంటుంది. కాంగ్రెసు ఎప్పుడూ జాతీయ సమైక్యత, సెక్యులరిజం,సోషలిజం, ప్రజాస్వామ్య కోసం పోరాటం సాగించింది. ఈ ప్రాథమిక విధానాలకు ఎదురునిలుస్తూ ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు అనిపిస్తుంది. ఇది విచిత్రమైన పరిస్థితి. ప్రజల జీవన ప్రమాణం పెరగడం కోసం, ఆర్థిక—సామాజిక అభివృద్ధికోసం కాంగ్రెసు పార్టీ అనేక ప్రణాళికలను ఏర్పాటు చేసింది. ఈ విధానాలు ప్రజలకు నచ్చబడేవా అని పిస్తున్నది. ఆర్థికంగా దేశం స్వయంపోషకం కావాలని పరిశ్రమలను అభివృద్ధి చేశాం. మన ఉక్కు ఫాక్టరీలు ఉత్పత్తిలో రికార్డు సృష్టించాయి. ఇదీ ప్రజలకు నచ్చలేదు. అనిపిస్తున్నది. దేశం అభివృద్ధి చెందడానికి సాంకేతిక వైజ్ఞానిక రంగాలను గ్రామీణ వాతావరణం వైపు మళ్లించాం. రైతులు పుష్కలంగా ఆహార ధాన్యాలను పండించారు. వచ్చినవన్నీ సృష్టించిన ఈ పద్ధతికి వ్యతిరేకంగా నా ప్రజలు తీర్పు ఇచ్చారు?

'విదేశీ వ్యవహారాలను సరిదిద్దడంలోను, సరిదిద్దడంలోను కాంగ్రెసు ప్రభుత్వం ఎంతో వివేకాన్ని నిశాల దృక్పథాన్ని ప్రదర్శించింది. ఇందుకు వ్యతిరేకంగానా ప్రజలు తీర్పు ఇచ్చారు.

ఈ ప్రశ్నలన్నింటికీ ఒకటే సమాధానం కనిపిస్తున్నది. ప్రజల తీర్పు కాంగ్రెసు ప్రాథమిక సూత్రాలను వ్యతిరేకించినది కాదు. అనుకున్న మేరకు అభివృద్ధిని సాధించకపోవడమే ప్రజల ఆగ్రహానికి ఆలవాలమైనది. ఇటీవల అత్యవసర పరిస్థితిలో తొందరపాటువల్ల ప్రజలకోపానికి గురికావలసి వచ్చింది. ఇది చాలా ఘోరమైన పతనం. ఉపయోగకరమైన విధానాలకు అమలు పరచడంలో తీసుకున్న చర్యలకు మధ్య చాలా దూరం ఏర్పడింది. అందుకే ఫలితం అనుభవించాము. కుటుంబ నియంత్రణవంటి ముఖ్యమైనపథకం కొన్నిచోట్ల నంచలనం కలిగించింది. ఎన్నికల వల్ల అత్యవసర పరిస్థితివల్ల కాంగ్రెసు ప్రభుత్వం గుణపాఠం నేర్చుకున్నదని నేను నొక్కి చెబుతున్నాను. ఈ కారణాలవల్ల కాంగ్రెసు పార్టీ దేశానికి చేసిన సేవను మరచిపోకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను

"మహాత్మాగాంధి జవహర్లాల్ నెహ్రూల పార్టీ అయిన కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో వున్నా, ప్రభుత్వంలో వున్నా ప్రజాస్వామ్య విధానాలను విడచి పెట్టదు.మార్గదర్శకులైన పెద్దల అడుగుజాడల్లో మేమూ నడుస్తాం. ముస్లింలు, హరిజనులు, గిరిజనులు, మహిళలు పిరంపరికీ సమానత్వం సమాన హక్కులకోసం కాంగ్రెసు పోరాడు తుంది.



'భారతదేశం సువిశాలమైనది. క్లిష్టమయ వ్యవస్థలో నిండిన దేశం. ఈ దేశాన్ని పాలించడం సామాన్యమైనవిషయం కాదు. ఈనాడు ఇప్పుడు జనతా పార్టీ ఎదుర్కొంటున్నది. దీనికి శ్రీ మురార్జీ నాయకత్వం వహిస్తున్నారు. శ్రీమురార్జీ రాజకీయ చతురుడు, అనుభవజ్ఞుడు. దేశాన్ని నిర్మాణాత్మకంగా దిద్ది తీర్చడంలో కాంగ్రెసు పార్టీ కుడిభుజంగా పని చేస్తుందని నేను హామీ యిస్తున్నాను. మాసహకారాన్ని కూడా కొత్త ప్రభుత్వం హృదయ పూర్వకంగా స్వీకరిస్తుందని ఆశిస్తున్నాము'. అన్శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

రామేశ్వరరావుకుపార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీఉపనాయకత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీ ఉపనాయకులలో ఒకరిగా శ్రీ జె. రామేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

మాజీ కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు.

లోక్‌సభలోని పార్టీ సభ్యులలో శ్రీ ఎం.వి. కృష్ణప్ప, శ్రీ శ్రీ స్టీవెన్ ఉపనాయకుని పదవికి పోటీ నుంచి విరమించుకున్నాక, అదేవిధంగా డాక్టర్ కరన్‌సింగ్‌తో పోటీ చేయదలచుకున్న నలుగురు పోటీ నుండి విరమించుకున్నాక వారిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించ బడింది.

శ్రీ వై. బి. చవాన్ ఇదివరకే నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

తర్వాత లోక్‌సభలోని పార్టీసభ్యులతో నింపవలసిన రెండు కార్యదర్శి పదవులకు శ్రీ కె. గోపాల్, శ్రీ తులసీదాస్ దాసప్పలు ఎన్నికైనట్టు ప్రకటించారు. ఏడుగురు అభ్యర్థులు పోటీ నుంచి ఉపసంహరించుకున్నారు.

ఇంకో ఉపనాయకుని పదవి రాజ్యసభ సభ్యులకు రావాలి. ఈ పోటీ ఇద్దరి మధ్య చౌధరి రణబీర్‌సింగ్, శ్రీ ముల్కా గోవిందరెడ్డి మధ్య జరుగుతుంది. బదుగురు పోటీనుంచి ఉపసంహరించుకున్నారు.

ఇదేవిధంగా రాజ్యసభ వర్గం నుండి ఎన్నుకోవలసిన మూడో కార్యదర్శి పదవికి సర్దార్ అంజాద్ అలీ, శ్రీ ఎన్.పి. చౌధరి మధ్య జరుగుతుంది. మరో నలుగురు పోటీ నుండి విరమించుకున్నారు.

పార్టీ కార్యవర్గ సభ్యత్వానికి పోటీచేయ గలచిన ముప్పై మందిలో ఆరుగురు ఉపసంహరించుకున్నారు. అంటే ఇప్పుడు లోక్‌సభ వర్గానికి ఉద్దేశింపబడిన పరిషారు స్థానాలకు 24 మంది పోటీ చేస్తున్నారు.

రాజ్యసభ వర్గానికి కేటాయింపబడిన ఎనిమిది స్థానాలకు 22 మంది పోటీచేస్తున్నారు. ముగ్గురు పోటీ నుంచి విరమించుకున్నారు.

లోక్‌సభసభ్యులలో పార్టీ కార్యవర్గస్థానాలకు పోటీ చేస్తున్నవారిలో శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ టి. ఏ. సంయి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉన్నారు.

ఉద్యోగ విరమణ చేయించబడిన వారి ప్రత్యక్ష చర్య

హైదరాబాద్, ఏప్రిల్ 6: సర్వీసు పూర్తి కాకముందే ఉద్యోగవిరమణ చేయించబడిన 6500 మంది సైలిలు ఉద్యోగులు ఏప్రిల్ 15 లోగా తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనని పక్షంలో ఏప్రిల్ 16 నుంచి రిలే నిరాహార దీక్షలతో ప్రత్యక్ష చర్యకు దిగటం ద్వారా, గడువు పొడిగించ బడిన శాసనసభ రద్దుకు, వెంగళరావు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి కొత్తగా ఎన్నికల నిర్వహణకు డిమాండ్ చేయటం తప్ప గత్యంతరం లేదని,సర్వీసు పూర్తికాకముందే ఉద్యోగవిరమణ చేయించ బడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సోమవారంనాడు గవర్నర్ శ్రీ బి. జె. దివాన్‌ను కలుసుకున్నప్పుడుస్పష్టం చేసింది.

వీరికోర్కెలపట్ల గవర్నర్ పూర్తిసానుభూతి ప్రకటించి ఉద్యోగులపై గల ఆరోపణలను పరిశీలించి తగు చర్య తీసుకునే నిమిత్తం యీ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తానని వాగ్దానం చేసినట్టు యీ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఏ. అఖ్తర్ తెలియజేశారు.

నిజామ్ గోల్డుకప్ ప్రీక్వార్టర్ ఫైనల్‌లో రోడ్డు రవాణా రిక్రియేషన్‌క్లబ్

హైదరాబాదు, ఏప్రిల్ 6 : గోపాల్ మహల్ పోలీస్ స్టేడియమ్‌లో జరుగుతున్న నిజామ్ గోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో రోడ్డు రవాణా రిక్రియేషన్ క్లబ్బు, వరంగల్ జిల్లా ఫుట్‌బాల్ జట్టుపై వాకోవర్ చేయటం ద్వారా ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశించింది.

ఢిల్లీలో భుట్టో దూత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : పాకిస్తాన్ ప్రధాని భుట్టో పంపిన ప్రత్యేక దూత షానవాజ్ ఖాన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ జగత్ మెహతాను కలుసుకొని గంటన్నర సేపు సంప్రతింపులు జరిపారు. చర్చల వివరాలు తెలియరాలేదు.

భుట్టోనుండి ప్రత్యేక సందేశంతో వచ్చిన శ్రీ ఖాన్ 6 వ తేదీన ప్రధాని మురార్జీనీ, విదేశాంగ మంత్రి శ్రీ వాజపేయీనీ కలుసు కొనగలరు.

రామగుండం-నిజామాబాద్ బ్రాడ్‌గేజి సర్వే ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 రామగుండం నుంచి నిజామాబాదుకు 160 కిలో మీటర్ల బ్రాడ్‌గేజి మార్గం నిర్మాణానికి సర్వేకు కేంద్రం ఆమోదించిందని రైల్వే మంత్రి శ్రీ మధూ దండావతే లోక్‌సభలో శ్రీ పి రాజగోపాల్ నాయుడుకు చెప్పారు సర్వే ప్రారంభ మైందనీ, యీ పని పూర్తి అయిన తరువాత రైలు మార్గం నిర్మాణాన్ని గురించి పరిశీలించటం జరుగుతుందని మంత్రి తెలియ జేశారు

ఈరైలుమార్గాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేసింది రాష్ట్రప్రభుత్వం సిఫార్సు చేసిన యింకొక రైలు మార్గం నడికుడి—పిడుగురాళ్ళ బ్రాడ్‌గేజి మార్గం యిదివరకే ఆమోదించబడింది

మొదటి దశలో 74 కిలో మీటర్ల బీబీ నగర్—నల్గొండ సెక్షన్ నిర్మాణం చేపట్టటం జరిగింది.

బియ్యపు మిల్లుల క్రమబద్ధీకరణ వాయిదా

(ప్రతినిధి)

ఏప్రిల్ 6 బియ్యం మిల్లులను అధ్యయనం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిని పాటించి పోయిన వేసవిలోనే పట్టు పట్టగలమని శ్రీ వెంగళరావు మంత్రివర్గం ఉదయం శాసన మండలిలో ప్రకటించారు

శ్రీ కె. రోశయ్య (కాం) అడిగిన ఉప ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు ఈమేరకు అప్పుడే ఉత్తరువు జారీచేసినట్లు ఆయన తెల్పారు

ధాన్యానికి సేకరణ ధర పెంచేవిషయం సెప్టెంబర్‌లో జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో పట్టు పట్టగలమని శ్రీ వెంగళరావు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ గోధుమ సేకరణ ధర పెంచారని, ధాన్యానికి కూడా కేంద్రం పెంచేట్లు చూడాలని కోరారు.

శ్రీ పి. వెంకట్రావు, (కాం) అడిగిన అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఆయా పంటల సమాన్య కాలాన్ని బట్టి, ఆయా ధాన్యాల ధరల నిర్ణయం జరుగుతుందని, గోధుమపంట వచ్చేకాలం మారాలంగా ముందు హాటిధర నిర్ణయం అయిందని అన్నారు. సెప్టెంబర్‌లో ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగినప్పుడు ధాన్యం సేకరణ ధర పెంచాలని, కేంద్రాన్ని పట్టుపట్టగలమని శ్రీ వెంగళ రావు హామీ ఇచ్చారు.

మిల్లర్లకు లెవీ తగ్గించే ప్రశ్నేలేదని శ్రీ ఎన్. ఎస్. రాజు అడిగిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

మిల్లర్లకు లెవీ తగ్గించే నక్కరలేదని, అంటే వారు ప్రభుత్వ అవసరాలను తీర్చడానికి, మిల్లులను అధునీకరణ చేయాలని, పరతు ప్రస్తుతానికి తొలగించాలని, తమిళనాడులో కూడా రెండేళ్ల వ్యవధి యిచ్చామని శ్రీ రోశయ్య చెప్పారు.

ఆ పరతును సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ముఖ్యమంత్రి అన్నారు.

అరతుకుముందు శ్రీ పి. బాలకృష్ణమ్మ అడిగిన ప్రధాన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, పురపాలక శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు సమాధానమిస్తూ, 50 ఎకరాలకు తక్కువభూమి వున్న రైతులకు లెవీ రద్దు చేయాలనీ ప్రతిపాదన ఏదీలేదని అన్నారు. అయితే1976లోరాష్ట్రంలో ఇకిఫ్ కాలంలో రైతులనుండి ధాన్యసేకరణ విరమించినట్లు మంత్రి తెల్పారు. రాబిపంట విషయంలో ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి వుందని మంత్రి వివరించారు.

జగజీవన్‌రామ్ సేవలు. 70 వ జయంతి సభలో ప్రశంసలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ దేశానికి చేసిన గొప్పసేవలను ఆయన 70 వ జయంతి సభలో పలువురు ప్రశంసించారు

నవభారత నిర్మాణంలో దాదాపు అర్ధశతాబ్దం పాటు శ్రీ జగ్‌జీవన్‌రామ్ కార్యశీలిగా భూమికను కొనసాగిస్తూ ప్రసంగాలు చేశారు ప్రముఖులలో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి డి జత్తి లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, కేంద్రమంత్రులు, మసిలిరీల్, నాయకుడు శ్రీ ఇబ్రాహీమ్ సులేమాన్‌సేట్, జనతాపార్టి నాయకుడు శ్రీ మధూ లిమాయే, సి పి ఐ నాయకుడు శ్రీ యోగేంద్రశర్మ వున్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : నిబంధ దేశాల సంయోజిత విభాగపు సమావేశాల్లో పాల్గొనే నిమిత్తం అస్సనిస్తాన్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ వహీర్ అబ్దుల్లా బుక్కరికి వచ్చినప్పుడు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ ఏ. బి. వాజపేయీ స్వాగతం చెప్పారు.



నిరాహార దీక్షలకు బెదిరేది లేదు: టీచరకు ముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6: నిరశన ప్రతాలకు, బెదిరింపులకు ప్రభుత్వం లొంగిపోతుం దనుకుంటే పొరపాటు కాగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మంగళవారం ఉదయం శాసన మండలిలో పాధ్యాయులను హెచ్చరించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించబడనందుకు నిరసనగా వారి ప్రతినిధులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన విషయం గురించి శ్రీ వి. సీ. రాఘవాచారి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ నిరాహారదీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు సమస్యల పరిష్కారానికి చివరి ఆయుధం కావాలని అన్నారు. గత మూడేళ్లు తాము ఉద్యోగుల సమస్యలను వారు కోరకుండానే ఎలా సామరస్య పూర్వకంగా పరిష్కరించిన్నదీ వివరించారు. ఉపాధ్యాయుల విషయంలో కూడా తాము ఆ పైఖరినే అవలంబిస్తున్నామని అన్నారు.

తమతో మాట్లాడకుండా, ఉపాధ్యాయులు నిరాహార దీక్షకు దిగారని, తమ మాటను వారు గౌరవించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ వి. సీ. రాఘవాచారి ఈ తరుణంలో జోక్యం చేసుకొని, ముఖ్యమంత్రికి చెప్పకుండా నిరాహార దీక్షకు ఉపక్రమించారనడం సబబు కాదని అన్నారు. తాత్కాలిక బడ్జెట్ పద్దులన్నీ తాము నిరాహార దీక్షకు దిగకముందే పంపిణీ అయ్యాయని చెప్పామని శ్రీ రాఘవాచారి పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల కార్యచరణ మండలితో చర్చలు జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని శ్రీ రాఘవాచారి కోరారు.

అనేక సందర్భాలలో ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించబడనప్పుడు ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా వుందని శ్రీ వి. రామారావు (జ. ప్ర.) ప్రశ్నించారు.

"నామీద మీరు గౌరవం వుంచలేదు. ఇప్పటికీ సమస్య పరిష్కరించడానికి నేను సంసిద్ధంగా వున్నాను. మీ (ఉపాధ్యాయ) ప్రతినిధులకు నాపికలేదు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఉపాధ్యాయ నిరాహారదీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 5: ఉపాధ్యాయులకు రావలసిన వేతనాలు, పెంచిన బకాయిలను చెల్లించనందుకు నిరసనగా సెక్రటేరియట్‌వద్ద ఉపాధ్యాయ ప్రతినిధులు జరుపుతున్న అంచలవారీ నిరాహారదీక్ష మంగళవారం నాడు కూడా కొనసాగింది.

శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు పి. రామ్‌బహ్మం, పి. భుజంగరావు, ఎం. జె. మాణిక్యరావు, 2 వ రోజున ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సి.డి.ఎస్. సభ్యుడు శ్రీ డి. శివరామరాజు కూడా రెండవ రోజున నిరాహార దీక్ష జరిపారు.

వీరితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కుటుంబీకులతో పాల్గొన్నారు.

ప్రయివేట్ జూనియర్ లెక్చరర్ల నిరాహార దీక్ష 4 వ రోజుతో ప్రవేశించింది. మంగళవారంనుంచి నిరాకాహార దీక్షను సెక్రటేరియట్‌వద్ద జరుపుతున్నారు. 4 వ రోజున ప్రయివేట్ జూనియర్ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం. వి. నరసింహారావు, శ్రీ ప్రసాదరావు (కర్నూలు) పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కొత్త మంత్రుల, ఎం.పి.ల నివాస సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: మంత్రులకు, కొత్త ఎం.పి.లకు నివాస సౌకర్యం కల్పించడం కేంద్రప్రభుత్వానికి ఎన్నడూ లేనంతటి క్లిష్ట సమస్యగా పరిణమించింది. మంత్రులు చాలా మంది కొత్తవారు. పైగా ఎం. పి. లలో కూడా నూరిడంట రెండువంతుల మంది కొత్తవారే. పాతమంత్రులు, ఎం. పి. లు ఇంకా తమ అధికార నివాసాలలోనే వుంటున్నారు.

పాత మంత్రులలో 40 మంది తమ నివాసాలను ఖాళీ చేయవలసిందిగా నోటీసులు ఇచ్చారు. మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ఇంకా ఇవ్వలేదు. అదేగాక 1962 నిబంధనల ప్రకారం ప్రధాని, ఉప ప్రధానులకు అసలు నోటీసులివ్వడానికి వీలు లేదు. వారి విషయంలో మంత్రి మండలి నిర్ణయాలు కొన్నారు. ప్రభుత్వము, లోక్‌సభ సచివాలయం చాలా పెద్ద ఎత్తున ఇల మారిపోయినందువలనే ఈ గృహ సమస్య ఇంత చిక్కు కలి

నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ

(N R S A)

(భారత ప్రభుత్వము, స్పేస్ అండ్ న్యూక్లియర్ డిపార్టుమెంటువారి ప్రచురించిన వ్యయం ప్రతిపత్తి గల సంస్థ)

కావలెను

I. హెడ్ ఆఫ్ పార్టీస్ డివిజన్ (గ్రేడ్ : T—13)

అ) కనీస అర్హతలు	మాస్టరియర్ ఫారెస్ట్రీ సబ్జెక్టు కోర్సు, డిప్లొమా యొక్క డిప్లొమా. లేక గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి ఫారెస్ట్రీ నందు డిగ్రీ. లేక స్పెషాలిటీ సమానం.
బి) అనుభవము	i) ఫారెస్ట్ మేనేజుమెంటు మరియు ఫారెస్ట్ వర్క్ ప్రత్యేక ప్రాతిపదికలో కనీసం 10 యేండ్ల పర్సు మరియు బోధన అనుభవము. ii) ఫారెస్ట్రీకి సంబంధించి ఫోటో ఇంటర్ప్రిటేషన్ యొక్క సాంకేతిక పరిజ్ఞానం.
సి) కోరదగినవి	మోడరన్ రిమోట్ సెన్సింగ్ ఉపకరణాల యందు పరిజ్ఞానము.

II. ఇన్స్ట్రక్టర్ / అసిస్టెంట్ (ట్రైనింగ్, జియాలజీ) (గ్రేడ్ : T—11)

ఎ) కనీస అర్హత	జియాలాలో నందు ఎం. ఎస్సి. లేక దానికి సమానం
బి) అనుభవము	i) జియాలాజికల్ సర్వే ప్రత్యేక ప్రాతిపదికగా జియాలజీ నందు కనీసం 3 యేండ్ల రీసర్చి మరియు/లేదా బోధన అనుభవము వుండవలెను. ii) ఎర్త్ సైన్సెస్ నందు సంబంధించి ఫోటో ఇంటర్ప్రిటేషన్ యొక్క టెక్నిక్స్ యందు పరిజ్ఞానము
సి) కోరదగినవి	i) జియాలజీ నందు డాక్టరేటు. ii) మోడరన్ రిమోట్ సెన్సింగ్ టెక్నిక్స్ నందు పరిజ్ఞానము

III అకౌంటెంట్ (గ్రేడ్ A—7/ A—6)

ఎ) కనీస అర్హత	i) మ ఖజానాగా కామర్సునందు 1వ తరగతి డిగ్రీ లేదా ఇంటర్మీడియట్ సి.ఎ./బి. సి. డబ్ల్యు. లేక లో ఎ. ఎస్. (కమర్షియల్) నందు, ఉత్తీర్ణత
బి) అనుభవము	i) బర్యతాయితత్వమైన హోదాలో అకౌంట్స్ నందు కనీసం 5 యేండ్ల అనుభవము. గవర్నమెంటు లేదా సెమీ గవర్నమెంటు సంస్థలలో పని చేసిన లేదా పని చేయించిన వారికి ప్రాధాన్యత యివ్వబడును
సి) కోరదగినవి	i) ప్రభుత్వ నిబంధనలు మరియు నిధానములు కమర్షియల్ మరియు వర్క్స్ అకౌంట్సు, మరియు కంప్యూటర్ అకౌంటింగ్ లయందు పరిజ్ఞానము. ii) హిందీనందు వ్యవహరించగల పరిజ్ఞానము.

IV అసిస్టెంటు స్టోర్సు ఆఫీసర్ (గ్రేడ్ A—7)

ఎ) కనీస అర్హతలు	ఇంజనీరింగ్, స్పెస్సు, ఆర్ట్సు లేక కామర్సునందు డిగ్రీ
బి) అనుభవము	i) తగిన రంగములందు కనీసం 5 యేండ్ల అనుభవము, అందులో 2/3 యేండ్లు ప్రభుత్వ శాఖలు లేక ప్రభుత్వ గల కమర్షియల్ ఆర్గనైజేషన్ స్టోరులు నందు సర్వే ఇన్వెంటరీస్ / ఎక్విప్‌మెంటులు సేకరణ మరియు నిర్వహణ, మరియు అకౌంటింగ్ లు యందు వుండవలెను. ii) ఇంజనీరింగ్ మరియు జనరల్ స్టోర్సును అందుకొనుట చేట్టుట, నిలువ చేయుట, పేకింగ్ చేయుట, పంపిణీ చేయుట, మరియు అకౌంటింగ్ విధానములు తెలిసి వుండవలెను. సామగ్రి యొక్క ప్రణాళిక, ప్రొజెక్టింగ్, మరియు స్టాక్ అకౌంటింగ్ బాగుగా తెలిసి యుండవలెను. స్టోర్సులను లోడు, రైలు, మరియు విమానాలయందు రవాణా చేయుటలో సమర్థమైన ప్రణాళిక పరిజ్ఞానము, మరియు క్వాలిటీ వస్తు మరియు పోర్టు సౌకర్యాలు వెల్లడించుటను గూర్చి తెలిసియుండవలెను.
బి) కోరదగినవి	i) రైలు మరియు మేన్ రిప్రొడక్షన్ పనిముట్లు మరియు సామాగ్రియందు పరిజ్ఞానము కలిగియుండవలెను. ii) కొనుగోలు విధానముల యందు పరిజ్ఞానము. iii) కంప్యూటర్కు నిర్వహణకు క్రొత్త మార్గములను కనుగొనుట iv) ఇండెంటింగ్ వ్యవహారము చేయుగల పరిజ్ఞానము.

V కార్పెంటర్ (గ్రేడ్ T—8/1—7 / T—6)

ఎ) కనీస అర్హతలు	i) హయ్యర్ సెకండరీ లేక దానికి సమానం.
బి) అనుభవము	i) వివిధ రకములైన చేవులు, వీనీయర్ ఫోటోగ్రాఫులు, టెక్నికల్ సబ్మిషన్ వగైరాలను చేయుట మరియు నిర్వహించుట సర్వే సంస్థలందు కనీసం 10 యేండ్ల అనుభవము అనుభవమును నందు కొంత భాగము ఎయిర్ సర్వేస్ ఫోటోగ్రాఫింగ్ లేక డ్రాయింగ్ ఆఫీస్ నందు వుండవచ్చును. ii) ఆయా సందర్భములందు భారత ప్రభుత్వముచే జారీ చేయబడు సెక్యూరిటీ క్లాసిఫైడ్ డాక్యుమెంట్లకు సంబంధించిన నియమములు మరియు నిబంధనల యందు పరిజ్ఞానము
సి) కోరదగినవి	i) రైఫిల్ ప్రాక్టీసునందు అనుభవము. ii) స్పెస్సు లేక ఆర్ట్సునందు డిగ్రీ.

గమనిక: పై నెం V పద్దుగల ఉద్యోగము (రికార్డు కీపర్) హైదరాబాద్ (ఎ.పి.) నందు గలదు

మిగిలిన అన్ని ఉద్యోగములు ఇండియన్ ఫోటో ఇంటర్ప్రటేషన్ ఇన్‌స్టిట్యూట్ డెహ్రాడూన్ (యు. పి.) నందు గలవు

2 వయస్సు : తేది 1—5—77 నాటికి I & II ఉద్యోగులకు 40 యేండ్లు కంటే మించరాదు మరియు ఇతర ఉద్యోగములకు 35 యేండ్లు మించరాదు.

3. జీతం యొక్క స్కేళ్లు :—

ఇంజనీరు / సైంటిస్ట్ 'బి' (T—13) రు. 1500—60 — 1800— —100—2000.

ఇంజనీరు / సైంటిస్ట్ 'బి' (T—11) రు. 700—40—900— ఇబి— 40—1100—50—1300.

అసిస్టెంట్ / సైంటిఫిక్ అసిస్టెంట్ 'బి' (T—8) / టెక్నికల్ అసిస్టెంట్ 'ఇ' (A—7) రు. 550—25— 750 —ఇబి—30—900.

ఇంజనీర్ / సైంటిఫిక్ అసిస్టెంట్ 'బి' (T—7) / టెక్నికల్ అసిస్టెంట్ 'డి' (A—6) రు. 470—15— 530 —ఇబి—20—650— ఇబి —25—750.

ఇంజనీర్ / సైంటిఫిక్ అసిస్టెంట్ 'ఎ' (T—6) రు. 425—15—500—ఇబి— —15— 560—20 —700

4. పై నిబంధనలు క్రింద హెచ్. ఆర్. డి. ఎ. మరియు ఎన్.సి.సి.లో కనీస స్కేలు పద్దు రాగల మొత్తం రాబడులు.

గ్రేడ్		డెహ్రాడూన్ పద్దు	హైదరాబాద్ పద్దు
T—13	రు.	1953 00	—
T—11	రు.	1029 00	—
T—8 / A—7	రు.	808 50	898.50
T—7 / A—6	రు.	690.90	766.10
T—6		—	692.75

iii అర్హతలు, అనుభవము మరియు సామర్థ్యములపై ఆధారపడి అర్హులైన అభ్యర్థులకు కనీస స్కేలు పద్దు హెచ్చు ప్రారంభ జీతము ఇచ్చుటకు పరిశీలింపబడుదురు.

4. ప్రత్యేక సందర్భములలో పదవుల్ని అర్హతలు, అనుభవము సడలింపబడును.

5. ఆయా పనులలో ప్రత్యేక అనుభవంగల మాజీ సైనికులు కూడా దరఖాస్తు చేయవచ్చును

6. దరఖాస్తులతో పాటుగా "నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ" వారి పేర్న సికింద్రాబాద్ నందు చెల్లింపబడునట్లు పోస్టు నం. I నకు రు. 16 (షె. కు / షె. తె. ల వారి విషయంలో రు. 4/—) పోస్టు నం. II నకు రు. 8 (షె. కు/ షె. తె. ల వారి విషయంలో రు. 2/—) III నుండి V ఉద్యోగములకు రు. 5/— (షె. కు / షె. తెగల వారి విషయంలో రు. 1—25) లకు క్రాస్ చేసిన యిండియన్ పోస్టులు ఆర్డరును పంపవలెను.

7. గ్రేడ్ T—13 ఉద్యోగమునకు ఇంటర్వ్యూకు పిలువబడిన వ్యక్తులకు రానూపోను మొదటి తరగతి సింగిల్ రైల్వే ఖర్చు మరియు ఇతరులకు వారి నివాస స్థలానికి దగ్గరలోని స్టేషను నుండి ఇంటర్వ్యూ స్థలానికి రైల్వే అధికారులచే జారీ చేయబడిన వ్యాన్ రశీదులు తాలూ పరిచినచో దగ్గరమార్గం గుండా రెండవ తరగతి చార్జీ ఇవ్వబడును.

8. నిర్దుష్టమైన అభ్యర్థులు అవసరమైనచో భారతదేశంలోగల నేషనల్ రిమోట్ సెన్సింగ్ యొక్క అదీనంలోగల సెంటర్ / యూనిట్ / ప్రాజెక్టులలో దేనియందైనా ఉద్యోగమునకు నియమింపబడవచ్చును.

9. కేంద్ర/రాష్ట్ర, ప్రభుత్వముల అదీనంలో గల ప్రభుత్వ సర్వీసు / ప్రభుత్వరంగ సంస్థలు / స్వయం ప్రతిపత్తిగల సంస్థలలో ఉద్యోగములో గల వ్యక్తులు తమ దరఖాస్తులను వారి ఎస్టాబ్లిషుమెంటు ద్వారా పంపవలెను.

10. షెడ్యూలు జిల్లాలు మరియు షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

11. భారతీయులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

12. సిఫారసైన సిఫార్సు చేయించినచో అది అనర్హతగా భావింపబడును.

13. ఇవాలు అనుభవమైన యెడల, స్నేహితులు అతికించిన, స్వంత చిరునామా వ్రాసిన కవరును జతపరిచి పంపవలెను.

14. అవసరమైనచో పదోన్నతి ఉద్యోగములను భర్తీ చేయకుండు అధికారమును ఈ సంస్థ కలిగియున్నది.

15. ప్రకటన నెంబరు, ఉద్యోగపు నెంబరు మరియు ఉద్యోగపు పేరును విపరముగా తెలియపరచునూ, స్వంత చిరునామా వ్రాసి, స్టాంపులు (40 పైసలు) అతికించిన 10X25 సెం.మీ. సైజు కవరును పంపి, "ది సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ, 4. సర్దార్ పటేల్ రోడు, సికింద్రాబాద్—500003" వారి నుండి నిర్ణీతదరఖాస్తు ఫారములు పోస్టు ద్వారా పొందవచ్చును. స్వంత చిరునామా వ్రాసిన కవరు బక్కొక్కి దానికి ఒక దరఖాస్తు ఫారము మాత్రమే నమ్మంపి చేయబడును. ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను. భర్తీ చేసిన దరఖాస్తులు కవరులో ఉంచి, కవరు పై భాగమున "Application for the post of..... Advertisement No....." అని వ్రాయవలెను.

16. దరఖాస్తు ఫారముల జారీకి ఆఖరు తేది : 1 మే 1977.

17. భర్తీ చేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది : 10 మే 1977.

Advt. No. NRSA : A : 5/77

సైనిక్ స్కూలు, కోరుకొండ.

కేటరింగు అసిస్టెంటు కావలెను

మెట్రిక్‌లోబాటు, ఇంగ్లీషులో నుంచి పరిజ్ఞానము కలిగి, భారతీయ వంటకములు తయారుచేయుటలో అనుభవము పొందివుండవలెను. బోర్డింగ్ హౌస్‌లో కాటరింగ్ ఉద్యోగాలు చేసిన అనుభవం గలవారికి ప్రాధాన్యత గలదు. పారంభ వేతనము రు. 385. వయసు 40 సంవత్సరముల లోపు. కేటరింగ్ కోర్సు పట్టిన కేట్ గల మాజీసైనికులకు వయోపరిమితి సడలించబడును. దరఖాస్తు ఫారం, వివరములకు ప్రిన్సిపల్, సైనిక్ స్కూలు, కోరుకొండ—531214, విశాఖపట్నం జిల్లా (ఆం. ప్ర.) వారికి 25 పైసల స్టాంపు అంటించిన స్వంత అడ్రసు గల కవరును పంపి తేది 16 ఏప్రిల్ 1977లోపు పొందవచ్చును.

సిండికేటు బ్యాంకు: H/O మణిపాల్. శాఖ: గుంటూరు

వేలము నోటీసు

సందుమూలంగా యూనియన్మందికి తెలియ చేయడం నిమిత్తగా, ఈ క్రింద కనబరచిన ఆస్తులు బంగారు నగలపై అప్పు తీసుకొని వడ్డీయు మరియు అసలు మొత్తాలను చెల్లించనందున ది. 7—5—77వ తేదీ నాటికి అప్పు మొత్తము వడ్డీతో సహా చెల్లించని పక్షమున, వారి నగలు బహిరంగముగా, బ్యాంకు ఆవరణమునందు 14—5—77 తేదీన శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు వేలం వేయబడును. వేలమును నిలుపుటకును, మరియు వాయిదా వేయుటకును, బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

వరుస నెం.	అప్పు నెం.	తేదీ	పేరు, అడ్రసు	బాకీ మొత్తం 14.5.77 వరకు వడ్డీతో సహా.
1.	బి. యుల్. 530/72	7.8.72	కె. లింగన్న s/o లింగన్న 23/80, పాత గుంతకల్	రూ—పై. 755—40
2.	బి. యుల్. 11/73	23.1.73	యుల్. నరసింహా రెడ్డి s/o తిప్పారెడ్డి, పోలికి	436—80
3.	బి. యుల్. 149/73	17.4.73	గొల్ల బాలగాన్న s/o బసన్న కొనకొండ్ల	535—00
4.	బి. యుల్. 154/73	17.4.73	వై. వెంకటరాముడు s/o కొండు డోనలూడికి	989—00
5.	బి. యుల్. 254/73	24.5.73	యస్. ఎ. గఫూర్ s/o లతీఫ్‌సాబ్ రైల్వే కంట్రాక్టర్ గుంతకల్.	365—70
6.	బి. యుల్. 313/73	14.6.73	సేగు సత్యనారాయణ క్రిస్టి s/o రామయ్య 20/131, హనుమేష్‌నగర్ గుంతకల్.	4241—50
7.	బి. యుల్. 391/73	13.7.73	యస్. ఎవోర్ కుమార్ s/o బిస్లీల్‌గుప్త హోటల్ రాజా, గుంతకల్.	1881—00
8.	బి. యుల్. 407/73	17.7.73	యుల్. జానకిరామన్న s/o చిన్నవెట్టికలప్ప కొనకొండ్ల.	1509—50
9.	బి. యుల్. 410/73	18.7.73	యుల్. నరసింహా రెడ్డి s/o తిప్పారెడ్డి, పోలికి	2209—00
10.	బి. యుల్. 428/73	23.7.73	నేమన్న s/o బసన్న గడేకల్.	289—60
11.	బి. యుల్. 614/73	10.9.73	మంగల రామన్న s/o వాగ్దు గడేకల్.	531—60
12.	బి. యుల్. 670/73	21.9.73	కె. హెచ్. భాష్ s/o జాదర్ భాష్ పర్చేంటు, గుంతకల్.	2240—00
13.	బి. యుల్. 685/73	8.10.73	దక్కా కొండయ్య s/o పెదమంకన్న గుంతకల్ కొట్టాలు.	481—40
14.	బి. యుల్. 877/73	20.11.73	కె. మల్లయ్య s/o మారెప్ప గడేకల్.	250—70
15.	బి. యుల్. 932/73	3.12.73	డి.డి.బి.పి.నారాయణరావు s/o వెంకోబారావు కరణం, గొల్లలదొడ్డి	540—00
16.	బి. యుల్. 978/73	20.12.73	కె. వారాయణన్న s/o కె. జీవన్న గడేకల్.	533—60

గుంతకల్లు తేది: 6—4—76

వై. సత్యనారాయణ, బి ఏ. మేనేజరు.

మార్కెట్ ధరలు

బంగారం, వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఏప్రిల్ 5 :—

బంగారం తులం

కొనుగోలు	ధర	రు. 645—00
అమ్మకపు	ధర	రు. 648—00

వెండి కిలో

కొనుగోలు	ధర	రు. 1260—00
అమ్మకపు	ధర	1290—00
10 గ్రాములు	ధర	13—25

బొంబాయిలో

తులాలు, ఏప్రిల్ 5 : ఈ రోజు క్లోసింగ్ ధరలు ఇట్లు వున్నాయి :

వెండి (కిలో)	రూ.	1322—00
స్టాండర్డ్ బంగారం (7 తే)	రూ.	577—00
మిరియం (మార్చి)		—
మిరియం మే		1960—00

కలకత్తాలో

కలకత్తా లో వెండి క్లోసింగ్ : 310—00

హైదరాబాద్‌లో నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 5 : నూనె గింజల మార్కెట్టులో ఈ రోజు క్లోసింగ్ ధరలు ఇట్లు వున్నాయి

వేరుశనగపప్పు	100 కి. రు.	263—00
" నూనె	10 కి. రు.	60—00
పత్తి	70 కి. రు.	40—50
వేరుశనగగింజలు	80 కి. రు.	350—00
" నూనె	10 కి. రు.	84—00
" పత్తి	70 కి. రు.	120—00

ఆదోని మార్కెట్

ఆదోని, ఏప్రిల్ 4:— పట్ట క్లోజింగ్ ధరలు ఇలా వున్నాయి :

వేరుశనగనూనె	రు.	84—50
వేరుశనగకాయలు	రు.	—
నూనెగింజలు	రు.	1775—00
పత్తి విత్తులు	లక్షకు	133—00
	ఎర్రకు	148—00

ఆకాశవాణి

బుధవారం 6-4-77

హైదరాబాదు-ఎ

ఉ : 6—10 భక్తిరంజని మంటపాల గానం చేసిన భగవద్గీత 8—30 సి. హెచ్. భాస్కర్ : గానం.

మ : 12—05, సా. 5—15 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 12—40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి— పంట 1.30 మహిళా సమాజం.

సా : 5—30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి) 7—15 ఇట్లు—వాకిలి : వ్యవసాయ కార్యక్రమాలు : భూసార పరీక్షలు (పాటు 1) వాకిలి : కుబుర్లు 8—45 లలిత సంగీతం బాల మురళి, అభయాంబిక, చిత్తరంజన్— వసంత, ఎస్. సి. రాజ్యలక్ష్మి 9—30 వాద్య గోష్ఠి 9—45 ధ్వని— సాహిత్య పత్రికా కార్యక్రమం.

హైదరాబాదు-బి

ఉ : 9—05, మ : 2—20 పిల్లలగానం మ : 1—45, 2—30 వాద్యసంగీత్ 2—00 శాస్త్రీయ సంగీత్.

రా : 8—05 కన్నడ కార్యక్రమం 8.35 ప్రాదేశిక సంగీత్ 9—00 లాగరంజన్ 9—30 నైరంగ్.

యువవాణి

ఉ : 7—10 హిందూస్థానీ సంగీతం 7—55 విజ్ఞానజ్యోతి చిత్రసీమ 8—30 జూపార్‌నామా.

సా: 5—30 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 6—15 కర్ణాటక సంగీతం 7—05 ఇంద్రధనుస్సు సాహిత్య కదంబ కార్యక్రమం, కల్పవల్లి.

విజయవాడ

ఉ : 6—10 భక్తిరంజని, నామావళి 8—30, మ. 12—25 పి.ఎస్. శాస్త్రి గానం.

మ : 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 పసిడి పంటలు 1—30 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం.

సా : 5—15 రా. 9—30 లలిత సంగీతం 5—30 సంగీత శిక్షణ (సీనియర్కు) 7—15 పంటసీమలు వ్యవసాయ పాటశాల మొదటిభాగం (హైదరాబాదునుండి) 8—00 యువవాణి 9.45 ధ్వని, సాహిత్య పత్రికా కార్యక్రమం సాహితీ సమాధానం : సాహితీయాత్ర — రాళ్ల పల్లి అనంత కృష్ణశర్మ, జానకిలో జనాంతకం దువ్వూరి వెంకట రమణశాస్త్రి, కంకంటి వారి జానకి —వాక్చిత్రం జలసూత్రం రుక్మిణి నాథశాస్త్రి.

కడప

ఉ : 6—10 భక్తిరంజని ఎస్. ఎస్. రామారావు గానం చేసిన రామాయణసుందర కాండ 6—40 సుభాషితాలు 7—30 కర్ణాటక సంగీతం : వి. అనసూయా దేవి: గానం 8—30 చిత్రసీమ.

మ : 1—00 చిత్రలహరి.

సా : 5—15 చిత్రమాల తోడు—నీడ నుండి 6—05 స్థానిక ప్రకటనలు 7.00 రాయలసీమ ధరలు, వాతావరణం 8—00 షెడ్యూల్డు కులాల వారికి ఉద్యోగావకాశాలు 8—05 అభిరుచి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-బి

రా : 8—15 వాద్య సంగీత్ ఫిల్మ్ చిత్రమువులాన : నాదస్వరం 9—30 నాటకం (తెలుగు).

హరిజనులపై హింసాకాండ: కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 5 :

ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో హరిజనులు, బలహీన వర్గాలు జనతాపార్టీకి వోటువేసారు అనే కక్షతో సంధ్యా నియోజక వర్గంలోని వివిధ గ్రామాలలో—భూస్వామ్యవర్గాలు కొన్నిచోట్ల హింసా కాండలతో—యీ ప్రజలను వేధించు చున్నట్లు, కర్నూలు జిల్లా కలెక్టరు చేసిన ప్రకటనను పత్రికలలో చూచిన మీదట రాష్ట్ర హరిజన కాంగ్రెసు కార్యకర్తలు ఇక్కడి గాంధీభవన్‌లో సమావేశమై దౌర్జన్య, హింసా కాండలను నిరసించుతూ తీర్మానించారు. భూస్వాములు తమ చర్యలను విరమించక పోతే, రాష్ట్రంలోని హరిజనులు, బలహీన వర్గాలు, రాష్ట్రస్థాయి ఆందోళనను ప్రారంభించ వలసి వుంటుందని, ప్రభుత్వం వెంటనే హరిజనుల ప్రాణ మాన ధనములను రక్షణ, భద్రతలు కలిగించి, వారిని ఆదుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించుచూ మరొక తీర్మానమును ఆమోదించారు.

ఈ సమావేశమునకు రాష్ట్ర హరిజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. పలువురు కాంగ్రెసు నాయకులును, ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగను, నరసాపురం దక్షుడుగా పిలవబడు పేరు కీర్తులు ఆర్జించిన శ్రీ నీలం సంజీవ రెడ్డి పాటు చేసిన సంధ్యాల పార్లమెంటరీ నియోజక వర్గంలో ఇటువంటివి జరగటం ప్రజాస్వామ్య ప్రభుత్వ సిద్ధాంతాలకు గొడ్డలి పెట్టు గాను, నియంత్రత్వ శక్తులకు ప్రోత్సాహకరమగాను వున్నవని శ్రీ సాక సత్యం (లాగ్.) శ్రీ గుడిపల చిట్టిబాబు, శ్రీ ఉంగరాల సూర్యనారాయణ, శ్రీ బుడిత బోగయ్య ప్రభృతులు ఉపన్యసించారు

శ్రీ మునలయ్య ప్రకటన

ప్రదేశ్ కాంగ్రెసు అల్పసంఖ్యాకుల అధ్యక్షుడు శ్రీ మునలయ్య ఈ దిగువ ప్రకటన చేశారు : లోక్‌సభ ఎన్నికలు అనంతరం దేశ రాజకీయ పరిస్థితులలో సంభవించిన అవాంఛనీయ పరిణామాలు దుష్ట్రగ్రామాల ప్రాంతాలలో ధనిక రైతు భూస్వామ్య వర్గాల వారు హరిజన, బలహీన తదితర వెనుకబడిన ప్రజలపై కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించారనే కక్షకొలది దౌర్జన్య హింసాయుత చర్యలు జరిపి వారిని సాధించి వేధించు మన్నారని ఇటీవల కర్నూలు జిల్లా కలెక్టరు చేసిన పత్రికా ప్రకటన ద్వారాను, ఆయా ప్రాంతీయ జిల్లా కాంగ్రెసు కార్యవర్గాలు పంపిన తిపోర్టుల ద్వారాను తెలుస్తున్నది. ఈలాంటి సంఘటనలు మనదేశం వంటి ప్రజాస్వామిక దేశంలో హర్షింప తగ్గవి కావు. వోటువేసే హక్కు— ప్రతి భారతీయుని జన్మహక్కు వంటిది. ప్రతివ్యక్తీ తన యిష్టానుసారంగా వోటు చేసే స్వేచ్ఛ రాజ్యాంగ బద్ధంగా యివ్వబడినది. ఏ ఒక్కరిని బలవంతంగా —బంధించి— దబ్బుపట్టాంతో వోటు చేయించుకొనుట నిరంకుశత్వముగా ఎంచ బడుతుంది.

ఇటువంటి చర్యలు — రాయలసీమలోని గ్రామీణ ప్రాంతాలలోను, నల్గొండ జిల్లాలలో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలోను రోజు రోజుకూ మితి మీరుచూ, పేద వర్గాలకు భయాందోళనలు కల్గించు చున్నవి. ప్రభుత్వం వెంటనే యిలాంటి సంఘటనలపై దర్యాప్తు చేయించి—దబ్బు న్యాయమను ఆరిపకట్టి పేద ప్రజలను భయాందోళనలనుండి కాపాడవలసిందిగా కోరుచున్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు అప్రమత్తతతో వ్యవహరించాలి— ప్రజలకు ఉపకరణం కలిగించాలి, ఆయా పట్టణ, మండల జిల్లా కాంగ్రెసు సంఘాలు కార్యకర్తలు అవసరమైన నిరోధక చర్యలు తీసుకోవాలి, కోరుచున్నాను

చిత్తూరు జిల్లా గ్రామాలకు విద్యుత్

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, ఏప్రిల్ 4 : చిత్తూరు తాలూకాలోని అనంతపురం, ఎత్తేరి, పెద్దేవల్లి, తెకుండురం గ్రామాలకు, కుప్పం తాలూకాలోని యమిగ్నివలి, నేలుమేరుతాలూలోని నందగట్టు గ్రామాలకు రాష్ట్ర ప్రత్యేక పథకాలికాకార్యక్రమం క్రింద మార్చి నెలలో కొత్తగా విద్యుత్ సౌకర్యాలని ప్రారంభించారు. ఈ పథకం క్రింద చిత్తూరు విద్యుత్ విభాగానికి పాతిక గ్రామాలు చేటాయింపబడ్డాయి. వీటిలో 24 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అరిగింది. ఇవాళ్ల ఆరు సూత్రాల పథకం క్రింద రెండు గ్రామాలు, రాయలసీమ అభివృద్ధి మండలి చేటాయింపులు క్రింద మరో గ్రామానికి విద్యుదాన యత్నం చేయబడింది. ఈ గ్రామాల విద్యుదీకరణ 1977 మార్చి లోగా పూర్తయింది.

హిందూస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ అధ్యక్షుడుగా ఆర్. ఎం. భండారీ

బొంబాయి, ఏప్రిల్ 4: హిందూస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్, కాల్ టెక్నోక్రాట్ కుర్మాగారాల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఆర్. ఎం. భండారీ సోమవారం నాడు పదవీ స్వీకారం చేశారు.

ఈ రెండు ప్రభుత్వ రంగపు చమురు కంపెనీల ప్రధాన కార్యనిర్వహణాధికారిగా యీ నియామకానికి ముందు శ్రీ భండారీ భారత చమురు కార్పొరేషన్ ఆర్థిక విభాగం డైరెక్టర్‌గా పని చేశారు.

ఆంధ్ర పవిత్ర వారపత్రిక మరమండి

రేడియో వ్యయినింగ్

రేడియో మెకానిక్‌గా పనిచేయుటకు రేడియో ట్రాంజిస్టర్ కొండు నిమిత్తము 10th పైన వారు అడ్మిషనుపొరం, ప్రాస్పెక్టసుకు 1 రూ. పం. ఒ. పంపండి.

Pricipal, SRE College, Govt. Licenced Donka Rd, Guntur-2.

పేరు మార్పు

బి. బూరయ్య, తండ్రి బావిశెట్టి అగ్గయ్య వయస్సు (33) సం.లు, మరియు బి. హెచ్. ఇ. ఎల్ నందు "సి" గ్రేడ్ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌గా పనిచేస్తూ, రామచంద్రపురం టవున్, రామచంద్రపురం (పిన్‌కోడ్ పైన్) పటన్ చెరు తాలూకా, మెదక్ జిల్లా నందు నివసిస్తున్న నేను నా వస్తువు పేరు బి. బూరయ్యకు బదులుగా బావిశెట్టి శాంతేశ్వరరావుగా మార్చు కొనుమన్నానని బందుమూలముగా తెలియ జేయడమైనది. బి. బూరయ్య.

అప్పు

రు. 10,000లు అంతకుమించి వ్యాపారాభివృద్ధికి, షెడులు, భవనాలకు, భూమి, దియేటరు, పెట్రోల్ ప్యాక్టరీ, బిల్డింగ్ కంపెనీ, పెద్ద పరిశ్రమలకు పరిశుద్ధమైన వడ్డీకి మరియు మంచి నాణ్యతలో తిరిగి చెల్లించే పద్ధతిపై లభించును.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్, 293/302, శాంతినివాస్, 2వఅంతస్తు, ఎ. పి. రోడ్, ఫోర్టునమాజ్, బొంబాయి. 400004 ఫోన్: 381131

శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట-508115

ప్రకటన

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము కార్యనిర్వహణాధికారి గారి నుండి ఈ క్రింది ప్రకారం సీలు వేసిన కొటేషనులు దిని 16—4—77 వరకు కోరబడుచున్నవి

1. ప్రింటింగ్ :
   1. క్షేత్ర మహాత్మ్యము పుస్తకముల ముద్రణ ప్రతి 1,000 వద్దకు రేటు.
   2. క్షేత్ర దర్శిని
   3. అనర్థధ్వారక స్తవము
   4. సుప్రభాతము
   5. స్తోత్రమాల
2. ఫోటోలు (రంగులవి) :

1. పట్టాభి	14"	X	20"
2. "	9"	X	11"
3. "	6"	X	7"
4. "	3"	X	4"

1. కొటేషనులు కోరబడుచున్న పైన వాని వివరములకు షెడ్యూళ్లు, కార్యాలయపు పని చేయు వేళల యందు రూ. 2—00లు మూల్యము చెల్లించిన దిని 12—4—77 నుండి 15—4—77 వరకు లభించబడును.
2. కొటేషనుల వెంట రూ. 1,000/—ధరావతు దేవస్థాన దివాణమున చెల్లించిన రశీదు జతపరుచబడవలెను.
3. కవరు పైన ముద్రణలకు కొటేషన్లు అని వ్రాసి ఉండవలెను
4. తేది 16—4—77 గం. 1—00 కొటేషను స్వీకరించ బడును. పరియు అదేరోజు గం. 4—00 లకు హాజరున్న కొటేషనుదారులు లేక వారి ప్రతినిధుల సమక్షముతో తెరువబడును.
5. ఏ కొటేషను గాని లేక అన్ని కొటేషన్లు ఏ కారణములు తెలుపకయే త్రోసివేయు అధికారము ఈ క్రింది వారు కలిగియుందురు.

కొటేషన్లు ట్రస్టు బోర్డు మరియు కమిషనరు గారి యామోదముతో బడి యుండును.

కార్యనిర్వహణాధికారి
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము
యాదగిరిగుట్ట — 508115
తా॥ భువనగిరి, నల్గొండ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శా

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయ మ్మంగళగిరి—4.

చిట్ టెండరు నోటీసు నెం. 29/76-77 తేదీ 1-3-77

యీ దిగువ పెడ్యూలులో ఉదహరించబడిన పనికి లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిలో సీలు వేయబడిన టెండర్లు, యీ దిగువ సంతకము దారునికి తేది 10.5.77 సాయంత్రము 3.30 గంటల వరకు తీసుకోనబడి ఆదే రోజున సాయంత్ర 3 గంటల 40 నిమిషములకు తెరువబడును.

2వతరగతి మరియు పై తరగతుల కంట్రాక్టర్లు, యీ దిగువ నుదహరించిన పనులు చేయుట అనుభవ

నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ

NRSA)

(భారత ప్రభుత్వము, డిపార్టుమెంటు ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీచే నిర్వహింపబడుతున్న స్వయం ప్రతిపత్తిగల సంస్థ)

కావలెను

ఈ దిగువ ఉద్యోగములకు షెడ్యూలు కులము / షెడ్యూలు తెగకు చెందిన అభ్యర్థుల మండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. ఇంజనీరు/ సైంటిస్టు (గ్రేడు : T—11 / T—9)

(షెడ్యూలు కులముల వారికి రెండు ఉద్యోగములు మరియు షెడ్యూలు తెగలవారికి ఒక ఉద్యోగము కేటాయింపబడినవి.)

అ) కనీస అర్హత మరియు అనుభవము : కంప్యూటర్ హార్డ్‌వేర్, లేక కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, లేక డిజిటల్ ఎలక్ట్రానిక్స్ లేక పాటరన్ రికగ్నిషన్ లేక డేటా బాంకులలో కనీసం ఒక సంవత్సరంఅనుభవముతో ఎలక్ట్రికల్ /ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ఇంజనీరింగునందు మాస్టరుడిగ్రీ. లేక ఆప్టికల్ డాటా ప్రాసెసింగులో మూడు సంవత్సరముల అనుభవముతో అప్లైడ్ ఆప్టిక్స్/ ఫోటో ఆప్టిక్స్ నందు మాస్టరు డిగ్రీ.

బి) పనులతీరుబాటు: మామూలు సైంటిఫిక్ / టెక్నికల్ పనే గాకుండా, అవసరమైన యెడల వివిధ సామగ్రి/ పరికరములు, టెక్నికల్ స్టోర్సు, క్షేత్ర తరగతులను నిర్వహించుట వగైరాల వంటి ఇతర పనులను గూడా నిర్వహింప గలిగి యుండవలెను.

II. సైంటిస్టు (గ్రేడ్ : T—11 / T—9)

(షెడ్యూలు కులం & షెడ్యూలు తెగలవారికి ఒక్కొక్క ఉద్యోగము కేటాయింపబడినది)

అ) కనీస అర్హత: : జియోలజీ / జియోగ్రఫీ / అగ్రికల్చర్ సాయిల్ సైన్సుల యందు పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీ.

బి) అనుభవము: ఫీల్డు అనుభవములో కనీసం 2 సంవత్సరముల ప్రత్యేకానుభవం.

సి) కోరదగినవి: i ఏరియల్ ఫోటో ఇంటర్‌ప్రిటేషన్‌లో ఫార్మల్ కోర్సు అప్‌స్టడీ లేక ఏరియల్ ఫోటోగ్రాఫ్‌లు వాడుటలో అనుభవము.

ii) ఆధునిక రిమోట్ సెన్సింగు విధానములలో పరిజ్ఞానము.

III. సైంటిస్టు/ఇంజనీరు (జియోఫిజికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్)(గ్రేడు T—11/T—9)

(షెడ్యూలు కులమువారికి కేటాయింపబడినది.)

అ) కనీస అర్హత. : ఎలక్ట్రానిక్స్ ప్రత్యేక సబ్జెక్టుగా జియోఫిజిక్స్ లేక ఫిజిక్స్‌నందు ఎం. ఎస్‌సి. లేక ఎలక్ట్రానిక్ ఇంజనీరింగునందు ఎం.టెక్ లేక దానికి సమానం.

బి) అనుభవము: మేగ్నెటో మీటర్, ఎలక్ట్రోమేగ్నటిక్ సర్వే విధానములు వగైరాల వంటి జియోఫిజికల్ సర్వే పరికరముం డిజైను, అభివృద్ధి మరియు నిర్వహణాల యందు కనీసం మూడు సంవత్సరముల అనుభవం.

సి) కోరదగినవి: i) ఎయిర్ బోర్న్ జియోఫిజికల్ సర్వే ఇన్‌స్ట్రుమెంటేషను నందు అనుభవము.

ii) ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగు హార్డ్‌వేర్ విధానములలో అనుభవము.

IV. ఇంజనీరు అసిస్టెంటు (కన్‌స్ట్రక్షన్) (గ్రేడ్ : T—9 / T—8)

(షెడ్యూలు తెగల వారికి కేటాయింపబడినది.)

అ) కనీస అర్హత మరియు అనుభవము. : సివిలు ఇంజనీరింగునందు డిగ్రీ కలిగి కనీసం 3 సంవత్సరముల అనుభవము. లేక సివిలు ఇంజనీరింగు నందు డిప్లొమా కలిగి కనీసం 5 సంవత్సరముల అనుభవము.

బి) పనుల స్వభావము: చిన్న కాంక్రీటు స్ట్రక్చర్లను డిజైను చేయుట, అన్నివిధములైన అర్. సి. సి. పనులకు అంచనాలు తయారు చేయుట, చేసిన పనిని కొలుచుట, బిల్లులు తయారు చేయుట, ప్రీక్యాస్ట్ స్ట్రక్చర్ల యొక్క నిర్మాణమును పర్యవేక్షించుట. ఇతర డ్రేడ్‌ల యొక్క కంట్రాక్టర్లతో సహకరింప గలిగియుండవలెను.

సి) కోరదగినవి: ప్రజారోగ్య పని/ తోట పనులలో అనుభవము.

V. సైంటిఫిక్ అసిస్టెంటు (గ్రేడ్ T—9 / T—8)

(షెడ్యూలు కులము వారికి కేటాయింపబడినవి)

అ) కనీస అర్హత: వ్యవసాయం లేక వ్యావసాయిక ఇంజనీరింగునందు డిగ్రీ.

బి) అర్హత: పీల్డు పనిలో కనీసం ఒక సంవత్సరం అనుభవం.

సి) కోరదగినవి: i ఏరియల్ ఫోటోగ్రాఫ్‌లను ఉపయోగించుట & వివిధ విధముల మాప్‌లను ఉపయోగించుటలో పరిజ్ఞానము.

ii) రిమోట్ సెన్సింగునందు ప్రాథమిక పరిజ్ఞానం.

VI. ఇంజనీరు అసిస్టెంటు (గ్రేడు : T—8 /T—7)

(షెడ్యూలు తెగల వారికి కేటాయింపబడినది)

అ) కనీస అర్హత: : ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగు నందు డిప్లొమా.

బి) అనుభవము: : ఎలక్ట్రానిక్స్ పరీక్షా పరికరము, టెక్నికల్ స్టోర్సు, గ్రంథాలయము వగైరాలను నిర్వహించుటలో కనీసం 3 సంవత్సరముల అనుభవము.

VII. డ్రాఫ్ట్స్‌మెన్ (గ్రేడ్ : T—7 / T—6)

(షెడ్యూలు తెగల వారికి కేటాయింపబడినది.)

అ) కనీస అర్హత: : i) హయ్యర్ సెకండరీ లేక దానికి సమానము.

ii) ఏదైనా ప్రఖ్యాత సంస్థలో ఎయిర్ సర్వే/స్టీల్ రూల్‌మింగ్/ డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్‌నందు రెగ్యులర్ శిక్షణ.

బి) అనుభవము: : శిక్షణ అనంతరం కనీసం 4 సం.ల అనుభవము.

సి) కోరదగినవి: : i) లలితకళల యందు డిప్లొమా.

ii) గ్రంథాలయ నిర్వహణ మరియు రికార్డులను భద్రపర్చుటలో పరిజ్ఞానము.

2. 1—5—1977వ తేదీనాటికి వయస్సు : నెం : I నుండి IV వరకుగల ఉద్యోగములకు 45 సంవత్సరములకు మరియు నెం: VII ఉద్యోగమునకు 40 సంవత్సరములు మించి యుండరాదు.

3. జీతపు స్కేళ్లు :
ఇంజనీరు సైంటిస్ట్ 'ఎ' (టి—11) రు. 700—40—900—ఇబి—40—1100—50—1300.
ఇంజనీరు/సైంటిఫిక్ అసిస్టెంటు 'డి' (టి—9)— రు. 650—30—740—35—810—ఇబి—35—880—40—1000—ఇబి—40—1200.
ఇంజనీరు/సైంటిఫిక్ అసిస్టెంటు 'సి' (టి— 8)— రు. 550—25—750—ఇబి—30—900
ఇంజనీరు/సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' (టి—7)— రు. 470—15—530—ఇబి—20—650—ఇబి—25—750.
ఇంజనీరు/సైంటిఫిక్ అసిస్టెంటు 'ఎ' (టి—6) — రు. 425—15—500—ఇబి—15—560—20—700.

ii) ఎస్. ఆర్.ఎస్. వి. నిబంధనల ననుసరించి హెచ్. ఆర్. ఎ. మరియు సి. సి. ఎ. లతో సహా జీతము యొక్క కనీసపు మొత్తపు రాబడులు:
టి—11 : రు. 1141—00., టి—9 : రు. 1059—50,
టి— 8 : రు. 896—50, టి—7 : రు. 766—10,
టి—6 : రు. 692—75.

iii) అర్హతలు, అనుభవము & సామర్థ్యములపై ఆధారపడి అర్హులైన అభ్యర్థులకు కనీస స్కేలు వద్ద హెచ్చు ప్రారంభ జీతము ఇచ్చుటకు పరిశీలింపబడుదురు.

4. ప్రత్యేక సందర్భములలో వయస్సు, అర్హతలు, అనుభవము సడలింపబడును.

5. దరఖాస్తుతో పాటుగా "నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ"వారి పేర్న సికింద్రాబాద్ నందు చెల్లింపబడునట్లు I నుండి III నందుగల ఉద్యోగములకు రు.2/— IV నుండి VII ఉద్యోగములకు రు. 1—25 లకు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును పంపవలెను.

6. ఇంటర్వ్యూకు పిలువబడిన వ్యక్తులకు రానూ పోను రెండవ తరగతి సింగిల్ రైల్వే ఖర్చు వారి నివాస స్థలానికి దగ్గరలోని స్టేషను నుండి ఇంటర్వ్యూ స్థలానికి రైల్వే అధికారులచే జారీచేయబడిన కాష్ రశీదులు దాఖలు పరిచినచో దగ్గర మార్గం గుండా వార్జీ ఇవ్వబడును.

7. ఎన్నికైన అభ్యర్థులు అవసరమైనచో భారతదేశంలోగల నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ యొక్క అదీనంలోగల సెంటర్ / యూనిట్ / ప్రాజెక్టులలో దేనియందైనా ఉద్యోగమునకు నియమింపబడవచ్చును.

8. కేంద్ర/రాష్ట్ర, ప్రభుత్వములు అదీనంలో గల ప్రభుత్వ సర్వీసు / ప్రభుత్వరంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తిగల సంస్థలలో ఉద్యోగములో గల వ్యక్తులు తమ దరఖాస్తులను వారి ప్రస్తుత యజమానుల ద్వారా పంపవలెను.

9. భారతీయులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

10. ఏవిధమైన సిఫార్సు చేయించినచో అది అనర్హతగా భావింపబడును.

11. జవాబు అవసరమైన యెడల, స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా వ్రాసిన కవరును జతపరిచి పంపవలెను.

12. అవసరమైనచో ఏదైనా ఉద్యోగములను భర్తీ చేయకుండు అధికారమును ఈ సంస్థ కలిగియున్నది.

13. ప్రకటన నెంబరు, ఉద్యోగపు నెంబరు మరియు ఉద్యోగపు పేరును వివరముగా తెలియపరుస్తూ, స్వంత చిరునామా వ్రాసి, స్టాంపులు (40 పైసలు) అతికించిన 10×25 సెం.మీ. సైజు కవరును పంపి, "ది సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ, 4. సర్దార్‌పటేల్‌రోడ్, సికింద్రాబాద్—500003 వారి నుండి నిర్ణీత దరఖాస్తు ఫారములు పోస్టు ద్వారా పొందవచ్చును. స్వంత చిరునామా వ్రాసిన కవరు ఒక్కొక్క దానికి ఒక దరఖాస్తు ఫారము మాత్రమే నమ్మలు చేయబడును. ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను. భర్తీ చేసిన దరఖాస్తులు కవరులో ఉంచి, కవరు పై భాగమున "Application for the Post of ....." Advertisement No....." అని వ్రాయవలెను.

14. దరఖాస్తు ఫారముల జారీకి ఆఖరు తేది : 1 మే 1977.

15. భర్తీ చేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది : 10 మే 1977.

Advt No. NRSA : A: 4 77

అత్యవసర పరిస్థితిలో ఇందిర ప్రభుత్వం తీరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 : అంతరంగిక ఎమర్జెన్సీ మునుగు చాటున ఉద్భవించిన పుంటూ శ్రీమతి ఇందిరా గాంధి పరిపాలన సాగించిన పద్ధతిని శ్రీ హెచ్. వి. కామత్ తీవ్రంగా విమర్శించారు.

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ కామత్ (జ.పా.) 1975 జూన్ 25న రాష్ట్రపతి ఎమర్జెన్సీ ప్రఖ్యాపనపై సంతకం చేయడం, దానినిమంత్రిమండలికి మరునాడునివేదించడం యథాతథంగా జరిగినవంటే,అనాడు ప్రకటించబడిన ఎమర్జెన్సీ నిజంగా "న్యాయవిరుద్ధము, చెల్లనేరదు, రాజ్యాంగ వ్యతిరేకము" అని నొక్కి చెప్పారు. ఇందుకు బాధ్యులయిన వారిని అనాటి ఎమర్జెన్సీ కాలంలో పని చేసిన మంత్రులను న్యాయస్థానం దృష్టికి తెచ్చి నిర్దాక్షిణ్యంగా శిక్షించాలని కోరారు.

మాజీ మంత్రులు బన్సీలాల్,వోంమెహతా, వి. సి. శుక్లాలను, సంజయ్‌ను ఢిల్లీలోని "మాఫియామూటా"గాను, "చండాల్ చౌకడీ"గాను వర్ణించారు. ఈ ముటా ప్రజలపై నిరంకుశ నియంతృత్వ పాలనను విధించిందని, ఈనాడు వారు చరిత్ర "చెత్తకుండీ"లో పడి వున్నారని చెప్పారు. ఎమర్జెన్సీ చీకటి కాలంలో నెహ్రూ వంశాన్ని ప్రభుత్వంలో నుస్థిరం చేయడానికి కుట్ర జరిగిందని, కాని అది "అధ్వాన్నంగా చచ్చిందనీ" వర్ణించారు.

"వ్యక్తి ఆరాధన గురించి తాత్కాలిక రాష్ట్రపతి తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఒకప్పుడు డా.బి.ఆర్.అంబేద్కర్ ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు స్వేచ్ఛనిచ్చి తమ ఎంత గొప్ప వ్యక్తి అయినానరే ఆలాంటివారి ఇష్టానిష్టాలకు పదవి వేయకూడదని హెచ్చరించారు. డా.బి.రాజేంద్రప్రసాద్ కూడా రాజకీయవేత్తను భక్తితో ఆరాధించడం నియంతృత్వానికి దారి తీస్తుందని సూచించారు."

మేము "మీసా" అనగా మెయింటెనెన్స్ ఆఫ్ ఇందిరా అండ్ సంజయ్ యాక్ట్ క్రింద గత ఏడాది అక్టోబరు 2 గాంధి జయంతినాడు రాజఘాట్‌లో మహాత్ముని సమాధి వద్ద అరెస్టయినాం. 8 నెలలయాక నాపై కేసును మేజిస్ట్రేటు కొట్టి వేశారు. అట్టి సహనం ప్రదర్శించిన న్యాయమూర్తిని ఈ మాఫియా ముటా తరిమి వేయలేదా అని అనుకుంటూ వుంటాను."

"ఇండియన్ ఎయిర్‌లైన్స్ మాజీ చైర్మన్ ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ పి. సి. లాల్ పదవి నుంచి తప్పుకోవలసి వచ్చిన పరిస్థితులు గురించి దర్యాప్తు జరగాలి. ఆయన నిజాయితీ పరుడు. మాఫియా ముటాకు నచ్చనివారయిన కొందరిపై చర్య తీసుకునేందుకు ప్రయత్నించగా ఆయనను అలా శిక్షించడం జరిగింది."

"నాకాసంస్థ మాజీ అధిపతి డా. ధర్మతేజ విడుదల, రామకృష్ణ దాల్మియా, శాంతి ప్రసాద్ జైన్‌లకు కోర్టువారు శిక్ష విధించిన ఉదంతాన్ని చీఫ్ సెన్సారు (తొక్కి వేయించడం గురించి కూడా దర్యాప్తు జరగాలి."

"జనతా ప్రభుత్వానికి నా పూర్తి సహకారం అందిస్తాను. ప్రజాస్వామ్య విలువల ప్రాతిపదికపై సామాజిక —ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడం ప్రభుత్వ కర్తవ్యం."

"విదేశాలలో భారత్ కీర్తిప్రతిష్ఠలను పాడు చేసే ఎలాంటి మాటలు ఆనవద్దని సుబ్రహ్మణ్యం, చవాన్‌లు అంటున్నారు. రిచర్డ్ నిక్సన్ అధికార దుర్వినియోగం గురించి పత్రికలు వ్రాసినపుడు అప్పటి విదేశమంత్రి కిసింజర్ కూడా అలాగే అన్నారు. కాని నేనాడు అమెరికా ప్రతిష్ఠ ప్రపంచంలో అత్యున్నత స్థాయికి పెరిగినదేమో ఉజ్వలంగా భాసిస్తున్నది. కనుక కాంగ్రెసు నాయకుల సలహాగా త్రోసివుచ్చమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

చర్చలో శ్రీయుతులు నాథూరాం మిర్డా (కాం) బలబీర్‌సింగ్ (జ.పా.) యల్లదత్తకర్మ (జ.పా.) హెన్రి ఆస్టిన్ (కాం) పాల్గొన్నారు.

ఏజంట్లు కావలెను

కబురు స్టింపు అర్డర్లు కావ్వాను జేయుటకు ఏజంట్లుకావలెను.కమిషన్ 40%

SUBRAMANIAN.
46,CanalBank Road,Madras.35

థియొసోఫికల్ సొసైటి గార్డెన్స్, అడయార్

టెండర్లు

అడయార్, థియొసోఫికల్ సొసైటి గార్డెన్స్‌లో మామిడి, సపోటా, జీడిమామిడి, తాటి (ఆకులతోసహా) వెంగ,నేరేడు, బస్సియా, కుంకుడు మొదలగు వృక్షముల ఫలసాయముల బీజ పాక్కులకు టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములను మూపరింటెండెంట్ అప్ గార్డెన్స్ డిపార్టుమెంట్, థియొసాఫికల్ సొసైటీ,అడయార్,మద్రాసు—600020 వారినుండి పొందవచ్చును. టెండర్లు గడువు శనివారం 9 ఏప్రిల్1977 సా. 3గంటలతో పూర్తియగును.

ఆంధ్రప్రదేశ్ డయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

లాలాపేట, హైదరాబాదు-500040.)

పాల సరఫరా : ముందు చెల్లింపు

పాల తరగుదల కాలం వచ్చినందున, క్రొత్త వినియోగదారులు రోళ్ళమును పాల బూత్‌ల వద్దనే చెల్లించి, పాలను కొనుగోలు చేసుకొనుచున్నందువలన రోజా (రెగ్యులర్) వినియోగదారులకు అప్పు ఇవ్వుడు పాలు తగ్గుచున్నవి.

పాల సరఫరాను మెరుగుపరచుటకై, జంట నగరాలలోని వినియోగదారు లందరూ ముందుగా స్టాంపులు చెల్లించి 8—4—1977 వ తేదికి ముందుగా పాలకార్డులను కొనుగోలు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

జనరల్ మేనేజర్
పాల ఉత్పత్తుల కర్మాగారం

వ్యవసాయ మార్కెటు కమిటి కార్యాలయము, పీలేరు

టెండరు నోటీసు

పీలేరు మార్కెటు యార్డులో ఈ దిగువ తెలిపిన పనినిచేయుటకు వేరు వేరు సీలువేసిన టెండర్లు రిజిస్టరు చేయబడిన కాంట్రాక్టర్లనుండి 25—4—77 సాయంత్రం 4 గం. ల వరకు వ్యవసాయ మార్కెటు కమిటి అధ్యక్షులవారిచే మార్కెట్ కమిటి కార్యాలయము పీలేరులో,సీలు వేసిన టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం4.30 గంటలకు పరకు టెండర్లు అప్పుడు పోటెత్తి వున్న టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

పని వివరము	కాంట్రాక్టు మొత్తము	ధరావత్తు మొత్తము	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయువల సినకాలము	కాంట్రాక్టు తరుపు
పీలేరు మార్కెట్టు యార్డుపందు ఉత్పన్న నిజ ప్రభోరి గోడ నిర్మించుట	రు.8700.00	రు.218.00	రు.10.00	3 నెలలు	శ్రీ.వి.

టెండరు షెడ్యూలు మరియు దరఖాస్తులు వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయమునందు 18—4—1977 నుండి 23—4—1977వ తేదీ వరకు ఆఫీసు పని వేయు వేళలలో ఖరీదు చెల్లించి పొందవచ్చును. ఏ కారణము తెలుపకనే వాయిదా చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని అధ్యక్షుల వారికి అధికారము కలదు. టెండరు షెడ్యూలు కొన్న పొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయువేళల యందు తెలుసుకొనవచ్చును.

(సం.) వి. శ్రీనివాసులునాయుడు, కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పీలేరు.

(సం.) యం. సిబ్బర్ అలీబేగ్, అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పీలేరు.

ఇది కేవలం ప్రకటన మాత్రమే-ప్రాస్పెక్టస్‌కాదు

గోదావరి ప్లైవుడ్స్ లిమిటెడ్

(1956 కంపెనీల చట్టంక్రింద 11-10-1973న నెలకొల్పబడినది)

రిజిస్టర్డ్ కార్యాలయం: జె4/ఎఫ్-1, పూనాగ్,ఎమ్మార్సీ, దిల్‌సుఖ్‌నగర్ అవెన్యూ, హైదరాబాద్-500001
ఫ్యాక్టరీ: గంధర్వదోడ్డగరం మార్గం,గోదావరి తీరం, ఆంధ్ర ప్రదేశ్

హెడ్ ఆఫీస్: 8/202 పెద్దపల్లి-505 185 రామగుండం-505 208

ఒక్కొక్కటి రు. 10/- విలువైన 2,15,600 ఈక్విటి షేరులు. ఒక్కొక్కటి రు 100/- విలువైన 11 శాతం రీడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్స్ షేరులు కలిగి సరి సమానంగా ఇవ్వదలచిన పబ్లిక్ ఇష్యూకు తెరవబడిన ప్రాస్పెక్టస్ ఇదే.

ఈ పబ్లిక్ ఇష్యూను నిర్వహించడానికి అనుమతికొరకు, కంపెనీచట్టం-1956 ప్రకారం ఇవ్వ ఈక్విటి షేరులకు మరియు ఇవ్వబడిన ఆరోగ్యకరమైన ఆదాయాలకు అనుగుణంగా ఇవ్వదలచిన ప్రిఫరెన్సు షేరులకు సంబంధించిన ప్రతిపాదన.

దరఖాస్తు ఫారం 1977 ఏప్రిల్ 18వ తారీఖున ప్రారంభమై మే 2వ తేదీ శనివారంనాడు బ్యాంకింగ్ వేళల పూర్తయ్యే సమయానికి గాని లేక అలోపుగానే కంపెనీ డైరెక్టర్ల నిర్ణయాన్ని బట్టి ఎక్స్‌టెండెడ్ పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ 1977 ఏప్రిల్ 16వ తేదీన బ్యాంకింగ్ వేళల పూర్తయ్యేలోగా మాత్రంగానూ పొడిగించబడుతుంది.

కంపెనీ చరిత్ర :

ఈ కంపెనీ 1973 అక్టోబరు 11వ తేదీన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా నెలకొల్పబడినది. బ్యాపారాన్ని ప్రారంభించినట్లు 1974 మే,జూన్ 16వ తేదీన సర్టిఫికెట్టును పొందినది.

కార్డర్డ్ పేపర్ బోర్డు, కంపోస్ట్ నిపుణులలో ఒకరైన శ్రీ ఎస్. వెంకయ్యగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థయిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కంపెనీ ఏర్పాటు కన్నగా ఈ సంస్థను నెలకొల్పారు.

ప్రాజెక్టు :

రామగుండం పరిసరాలను, అంబేద్కర్ జిల్లాలోని ఉపమిగపడే సైనికుల్ మిల్స్ తయారుచేయడంకోసం ఆంధ్రప్రదేశ్‌లో మూడు గోదావరి జిల్లాలో వున్న రంధారపరంలో ఈరంపనీ ప్యాక్టరీని నెలకొల్పి నది. కంపెనీకి సంబంధ్యరానికి 15 లక్షం రద్దపు మీటర్లు తయారు చేయడానికి లైసెన్సు వుంది. అందుకు కావలసిన పారిశ్రామిక లైసెన్సును కూడా భారత ప్రభుత్వమునుండి పొందియున్నది ప్రాజెక్టు హోదా :

ఈ ప్రాజెక్టు ఆకర్షణలోపెట్టడానికి సమర్థవంతే బాలాపరచబడినది అనిగుర్తించి. ముఖ్యమైన ప్యాక్టరీ కలపాలనాలను పూర్తయినవి. ఆర్థికపరమైన ప్యాక్టరీ కలపాలు, సిద్ధంగా వివిధ గృహాలు కర్మాగారం రాగా మనుషు పూర్తయింది. ప్యాక్టరీలలో గ్యాస్ జెనరేటర్లు అమర్చి పనిప్రారంభించడం జరిగింది. ఈ సంస్థకి యంత్రాల సహాయంలోనే బాలాపరచగా సంస్థ 1978 సెప్టెంబరు నెలలో ప్రారంభమైంది. ఇటలీ, సిట్జర్లాండ్, పశ్చిమ జర్మనీ,ఆస్ట్రియా మరియు యంత్రాలు కొనుగోలుకొరకు తయారుకాని తుల్స్ ఆఫ్ ట్రేడ్‌లు ఏర్పాటు చేయబడినవి. ఆటోమేటిక్ పద్ధతి యంత్రాలతో ప్యాక్టరీ ఆధునికరించబడినది. ఇవి వర్షంలో కూడా పనిచేయగలవు. ఇవి తూర్పుగోదావరి జిల్లా రంధారపేటలోనే 8.18 హెక్టార్ల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి రీజనేషనుకు అనుగుణంగా ఇవ్వబడినది. ఇందులో 5 ఎకరాలు కంపెనీ కనుసన్నలో ఉండి, ఇందులో ఇప్పటికే ఇల్లు, ఆఫీసు, గోడౌన్ మొదలగునవి నిర్మించబడినవి. ఇందులో 3 ఎకరాలు ఇప్పటికే కంపెనీ ఆధీనంలోనే వుంది.

ప్రాథమిక అవసరాలు :

చేసిన అంచనా ప్రకారం రు. 142 లక్షలుకింద తెలిపిన విధంగా సమకూర్చబడుతోంది.

లాలాపెట్టుబడి		
ఈక్విటి	44-00	
ప్రిఫరెన్స్	5-00	49-00
బరువు బుణాలు		
విదేశ మారకం	42-00	
రూపాయలలో బుణం	36-00	78-00
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడి సబ్సిడి		16-00
		142-00

పి. అనుమతించినది :

6,00,000	ఒక్కొక్కటి రు. 10/- విలువైన ఈక్విటి షేరులు రు. 60,00,000
15,000	ఒక్కొక్కటి రు. 100/- విలువైన 11 శాతం రీడిమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్స్ షేరులు రు. 15,00,000
	75,00,000

బి. జారీచేసిన దందా చేసిన చెల్లింపుకు:

జారీచేసినది :

2,20,000	ఒక్కొక్కటి రు. 10/- విలువైన ఈక్విటి షేరులు రు. 22,00,000

రందా చేసిన

2,20,000	ఒక్కొక్కటి రు. 10/-విలువైన ఈక్విటి షేరులు రు. 22,00,000

చెల్లించిన :

90,980	ఈక్విటి షేరులు ఒక్కొక్కటి రు. 10/- విలువగలిగి ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఐ.డి.సి) కొక్కాటికి సరిసమానంగా రందా చేసినది, చెల్లించివది; రు.	9,09,800
90,980	ఈక్విటి షేరులు ఒక్కొక్కటి రు. 10/- విలువగలిగి శ్రీ ఎస్. వెంకయ్యగారు వారి అనుయాయులు కొక్కాటికి సరి సమానంగా రందా చేసినది. చెల్లించినది.	రు 9,09,800
10,020	రద్దైన షేరులు ఒక్కొక్కటి రు. 10/- విలువగలిగి (ఎ.పి.ఐ.డి.సి) కొక్కాటికి సరి సమానంగా రందా చేసినది. (ఇందులో బాలాకు రు 5/-బాపున కొక్కాటి చెల్లించవలసినది)	18,19,600
10,020	ఈక్విటి షేరులు ఒక్కొక్కటి రు. 10/- విలువగలిగి గంగిశ్రీ ఎస్. వెంకయ్యగారు వారి అనుయాయులు రందా కొక్కాటికి సరి సమానంగా రందా చేసినది.(ఇందులో బాలాకు రు 5/-బాపున కొక్కాటి చెల్లించవలసినది)	
	రు. 96,100	రు. 1,90,200
		రు. 20,09,800

సి. ప్రస్తుత జారీ :

2/20,000	ఒక్కొక్కటి రు 10/- విలువగల ఈక్విటి బాలాలు రు. 22,00,000
6,000	ఒక్కొక్కటి రు. 100/- విలువగల 11 శాతం రీడిమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్స్ బాలాలు రు. 6,00,000
	27,00,000

డి. ప్రస్తుతం జారీచేస్తున్నవారలో:

4,400	ఒక్కొక్కటి రు. 10/- విలువైన ఈక్విటి బాలాలు కొక్కాటికి సరి సమానంగా ఎ.పి.ఐ.డి.సి- కి చేటాయింపరం కోసం వుంటాయి. రు. 44,000

ఇ. ఈ ప్రాస్పెక్టస్ ప్రకారం కొక్కాటికి సరిసమానంగా బాలాలోసం (ఇలకు ఇవ్వదలచినవి :

2,15,600	ఒక్కొక్కటి రు 10/- విలువ గల ఈక్విటి బాలాలు రు. 21,56,000
5,000	ఒక్కొక్కటి రు 100/- విలువగల 11 శాతం రీడిమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్స్ బాలాలు (సర్దిన రేటు ప్రకారం అదిలోపే పన్ను విధింపకు లోబడి ఉదిన కంపెనీ పన్ను లో) రు. 5,00,000
	రు. 26,56,000

చెల్లించదగినది నిలంతరము :

దీనిపై తెలిపిన మొత్తాలు దరఖాస్తులేసినవుకు, కేటాయించిన తర్వాత చెల్లించాలి.

ఈక్విటి బాలాలు ప్రిఫరెన్స్‌బాలాలు

ఎ. దరఖాస్తు చేసినవుకు బాలాకు రు. 2-50బాలాకు రు. 25-00
బి. కేటాయించిన తర్వాత — రు. 2-50బాలాకు రు. 25-00
సి. మిగిలినమొత్తాన్ని కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయాన్ని పాటించి ఒకసారి గాని అంతకంటె ఎక్కువసార్లుగాని అడిగినప్పుడు చెల్లించాలి. అడగడానికి మధ్యవుండే వీలును కనీసం రెండు మాసాలకు తక్కువవుండదు. అలాగే కేటాయించడానికి మొదటి పాటి అడగడానికి కూడా వినియోగం రెండు మాసాలు వుంటుంది. అడగదలచిన పక్షము కనీసం 30 రోజుల నోటీసు ముందుగా ఇవ్వ అవసరం. ఈక్విటి బాలాలు, ప్రిఫరెన్స్ బాలాలు రెండిటి కలిపి ఒకేసారిగా, సమస్యలలో ఆకర్షణం అవుతుంది.



అండర్ రైటర్స్ :

ఆహరంగంగా జారీ చేయదలచినటువంటి ఒక్కొక్కటి రూ. 10/- విలువైన మొత్తం 2,46,600 ఈక్విటి బాలాలు. ఒక్కొక్కటి రు 100/- విలువైన 11 శాతం రీడిమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్స్ బాలాలు దిగువ తెలిపిన పద్ధతి 7 లో పూర్తిగా అప్పగరుతాయి.

అండర్ ర

గంటల పంచాంగం

1977 ఏప్రిల్ 6 బుధవారం
శ్రీ సంగళ నామ సంవత్సరం దక్షిణాయనం వసంత ఋతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి రా. 12-01, స్వాతి న. 9-00, వర్జ్యం న. 2-02 ల 3-28 వ

1977 ఏప్రిల్ 7 గురువారం
బహుళ చవితి రా. 8-55, విశాఖ ఉ. 6-34, అమృతం రా. 3-18 దు.గం న. 10-11 - 11-38 వ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)



ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపరు
పరులకు నీ సేయకునికి
పరరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము.)

శ్రీ వీరభద్రస్వామి పం. క్షేత్ర బహుళ తదియ
బుధ వారం

ప్రధానమంత్రి ప్రసంగం

ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయి దేశప్రజలని ఉద్దేశించి చేసిన తమ తొలి రేడియో ప్రసంగంలో తమ ప్రభుత్వం పైకి తరిని కొంతవరకు వివరించారు. అటు నంటి ప్రసంగంలో వివరంగా విధానాలని నిర్మించటం కష్టం కనుక ఆయన దేశంవిడుర్కొంటున్న వివిధ సమస్యలని స్పృశిస్తూ వాటి పరిష్కారం ఏ విధంగా జరుగుతుందని అనుకుంటున్నారో చెప్పారు. మహాత్మా గాంధీ రాజకీయాలమీద చేసిన తుదిప్రసంగం చెరగలేదనవచ్చు. దేశం క్షేమంతో రాజకీయ వాదులలో ఆత్మగౌరవ సంఖ్యాకులు సామాన్య ప్రజలతో పాన్నిహిత్యం కలవారుగా జీవించడానికి ప్రయత్నిస్తున్నారు. అంటే అతిశయోక్తి కాదు. మాటలలోకూడా నిండారో గాంధీగారి సిద్ధాంతాలమీద తమకిఉన్న గౌరవాన్ని తెలుపుతూ ఉంటారు మహాత్ముడు కొన్ని ఆచారాలకి చాలా ప్రచారం కల్పించారు—ఖద్దరు వేసుకోవటం, తాడకపోవటం, రాట్నం పడకటం మొదలయినవి కొందరు కాంగ్రెసువారు మాజీ కాంగ్రెసువారు వీటిని ఇంకా జాగ్రత్తగా పాటిస్తున్నారు. శ్రీ దేశాయి అటువంటి వారిలో ప్రముఖులు అంటే; ఆయన చాలా కాలంగా విన్నో పెద్ద పదవులలో ఉన్నారన్న సంగతిని మర్చిపోకూడదు. ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా శ్రీ దేశాయి భారతదేశం విదురుకొనే సమస్యల స్వరూపాన్ని బాగా అర్థం చేసుకుని ఉండటం ప్రధానమంత్రిగా ఆయన చేసిన ఈ ప్రసంగంలో స్పష్టం కావలసినంత ఉన్నప్పటికీ సమస్యల పరిమాణాల గుర్తింపుతోనంత ఉండవిపిస్తుంది. భారతీయులలో విశిష్ట శాతంగా మాలలో ఉన్నారు కనుక వారి స్థితిని మెరుగుపరచడం ప్రభుత్వ కర్తవ్యాలలో ఒకటిగా ఆయన పేర్కొనటం సమంజసంగా ఉంది. గాంధేయ సిద్ధాంతాలని అనుసరించి శ్రీ దేశాయి ప్రభుత్వం చేసిన అధికార వికేంద్రీకరణం మితిమీరిపోతే వచ్చే సమస్యలని గురించి పేర్కొన్నారు. సత్యనారాయణ పరిస్థితి విధిపు ఈ ప్రసంగం దుర్భరమయినదని నిరూపించింది. నిరుద్యోగులలో నిరభ్యర్థులు శ్రీ దేశాయి సంతాపాన్ని అనుభవించారు. విడుదల అయ్యాక ద్వేషం లేకుండా సడుచుకుంటున్న ఆయన ప్రజాస్వామ్య సంప్రదాయాల అవసరాన్ని గురించి చెప్పటం ఆశాజనకంగా ఉందని అనుకోవాలి. శ్రీ దేశాయి యువతరం ఉత్సాహాన్ని కొనియాడారు. ఉపాధ్యాయుల పాత్రని గురించి చెప్పారు. కలిసి పని చెయ్యాలన్నారు. పోలీసు వారికి గాంధేయ సిద్ధాంతాలని గురించి చెప్పారు. ఆర్థిక వ్యవస్థ స్థితి విన్నవించారు. విదేశ విధానాన్ని స్పృశించారు. సమగ్రంగా సూచించారు. దేశం ఇప్పుడిప్పుడే ఒక పెద్ద సంచలనం తరువాత కోలుకులటోంది. ఇంచుమించు అన్నివర్గాల వారూ ఏదో విధంగా ఈ సంచలనంయొక్క ప్రభావాన్ని తెలుసుకొన్నవారే, అటువంటి కాలంలో మహాత్మాగాంధీ బోధించిన సిద్ధాంతాలకి ప్రత్యేకమయిన విలువ ఉంటుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు తమ నడవడిక్కా ఆహింసావాదంవల్ల, తమకిఉన్న విశ్వాసాన్ని నిరూపిస్తున్నారు. ఇతరులు కూడా ఇదేరకంగా నడుచుకొనగలరని ఆశించాలి. విప్లవకల పాడాపుడిక్కడ్డి దెప్పనందిన పరిపాలనా కార్యక్రమాలమీద శ్రద్ధ మరింత పెరగవలసి ఉంది. పాలించే వారు ప్రజల అనుమతితో తమ విధులని నిర్వహించాలన్న సిద్ధాంతానికి భారతదేశంలో మరొకసారి గుర్తింపు వచ్చింది. కొత్త ప్రభుత్వం వీలయినంత మేలుచెయ్యగలదని ఆశించాలి.

అభాగ్య నగరం విశాఖ పట్టణం!

విశాఖపట్టణం పారిశ్రామికంగా దిన దినాభివృద్ధి చెందుతున్నదే తప్ప, స్థానిక ప్రజల సమస్యలను మాత్రం తగ్గించలేక పోతున్నది. మరి ఇంతటి ప్రాముఖ్యం సంతరించుకొన్న ఈ నగరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చూపవలసిన శ్రద్ధ చూపక పోవడం విశాఖవాసుల దురదృష్టమే అనుకోవాలి.

విశాఖ పురవీధులను పాలకులంగా పట్టి ఏడిపిస్తున్న ఒక ముఖ్య సమస్య 'సిటీబస్సులు' ఈ ప్రాంతపు సిటీబస్సుల అర్థరహిత నిధానాలకారణంగా ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, స్త్రీలు, పిల్లలు ఎందరో ఎన్నో ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కొన్నినెలల క్రితం 'కెపాసిటీ' పట్టతని ప్రవేశపెట్టారు (అంటే, బస్సు) అసలు కెపాసిటీనమరించి ప్రయాణీకుల నెక్కిస్తారు. 'స్టాండింగ్'లో కాలిబెట్టా ఎక్కనివ్వరు !) బస్సుండా పట్టతి పోయింది. మళ్ళీ 'పేసరు లోడింగు' ప్రారంభించారు. పేసరులోడింగులంటేసామానులు పేసర్‌లోడింగుకాదు. ఇరువైపుల ఉండే సీట్లకు మధ్య ఉన్న జాగాలోమూడు వరుసలుగా జనాలను నిలబెడుతున్నారు. అంటే ప్రయాణీకులకు పూరిస్థైతం సరిగా అందని దయనీయ స్థితి అది! బస్సులు అంత 'రోడ్'తో ఉన్నా వారి ఇచ్చ వచ్చినచోట్ల ఆపుతూ జాప్యం చేస్తుంటారు (తర్వాతి బస్సు వెంబడించేవరకు !).

విశాఖపట్టణంలో కొన్నివందల మురికి వాడలున్నాయి అంచనా. నిజానికి ఆ పరిసరాలు చూస్తేనే ఒళ్ళుకంపిస్తుంది! మరి ఆ ప్రాంతాల ప్రజలేలా జీవనాలుకడుపుతున్నారో భగవంతునికే ఎరుక! ముఖ్యంగా వర్షాల కాలంలో ఈప్రాంతాలు పట్టణ వాసుల ఆరోగ్యానికే పోని కలిగించేలవకాశ మేస్తుదుతోంది.

విశాఖలో విశాలమైన రోడ్డు, చాలా అరుదుగా కనిపిస్తాయి. ముఖ్యమైన రోడ్లన్నీ 'వన్‌వే' ట్రాఫిక్ రోజ్లే! ఒక్క వాహనమేతే నాలుబస్సుల్యాయిద్దుపోయేరంగ్ ఉండేంతరోడ్డు, పాదుల మదుము మొదలైనవిజలమరుమై పోతాయి. రోడ్డుపేరు చెప్పి జరుగుతున్నా, ఈసమస్యలి తొలగక పోవడం విచారకరం.

విశాఖపట్టణంలో 'మార్కెట్‌రోడ్'ని చెప్పుకోవలసింది 'పూర్తామార్కెట్‌లోట్టే! ఇది వన్‌వే ట్రాఫిక్ ! ఈ రోడ్డుపాడ ఇరుకుగా ఉండి వాహనాలాపై పోయే వారికి ఎంతో ఇబ్బందిని కలిగిస్తోంది. ఇక పోతే నగరంలోని సిటీబస్సులన్నీదాదాపు ఎంతోడ్డు మీదుగానే వెడ్తాయి

ఇక సినిమా థియేటర్లసంగతి. ప్రస్తుతం నగరంలో 17థియేటర్లు మాత్రమే ఉన్నాయి. (విశాఖ మునిసిపాలిటీలో చేరని గోపాల పట్టణంలో మరి రెండు సినిమా హాళ్ళు ఉన్నాయి). వీటిలో కొన్నికనీస సదుపాయాలతోనడుస్తున్నాయి. కొన్ని థియేటర్లలో ధూమపానంపై నిషేధమే (ఆచరణలో) లేక పోవడం విచారనీయం. ఫ్యాన్ సదుపాయాలుసైతంసరిగాలేని థియేటర్లు కొన్నిఉన్నాయి. ఈవిషయంలో ప్రభుత్వాధికారులబోక్యం అత్యవసరం !

ఇంటి అద్దెల విషయంలోను, ధరలవిషయంలోను భారతదేశంలోవిశాఖపట్టణానికి ప్రముఖ స్థానమే ఉందనవచ్చు. విశాఖ పరిసరాలలోనే ఎన్నో కూరగాయలు, ఆహార ధాన్యాలు, పప్పులు ఉత్పత్తి అవుతున్నా నగరంలో మాత్రం వాటిధరలుసామాన్యులకుఅందకుండానేసాగుతున్నాయి. 'ఎమర్జన్సీ' ఎత్తివేశారన్న ప్రకటనవెలువడిన వెంటనే విశాఖలోని హోటళ్ళలో 'అయిటెమ్'కు పెదులేక పదన్నెపలు చొప్పుపరకలు పెంచి వేశారు. ఈ నగరంలోని ఇళ్ళదగ్గరికూడా అతి ప్రియంగాతయారుచేయబడుతున్నవి గమనిగల విషయం.

విశాఖపట్టణం ఎన్నో సమస్యలతో నిండిన ప్రాంతం. ఇవాటి ప్రజలకు ఆదాగా ఉంటున్న మంగళ సమస్యలైన సమస్య 'సిటీ సరఫరా' మొదలాలలో ఈ సమస్య మరింత తీవ్రతరం దాల్చుతుంది. గతం సిదాది పాడుగునా విశాఖపట్టణానికి ప్రత్యేకంగా తెల్పదారుజాబుమరుమాత్రమే (అంటే 2 గం.ల నుండి నుమారు 6 గం.లవరకు) నీటిపైప్పులు సరఫరాయ్యాయి.

ఈ మహానగరంలో అందమైనపార్కులు లేవు. చెప్పుకోదగిన గ్రంథాలయమూలేదు. (యూనివర్సిటీ లైబ్రరీ సంగతి వేరని వేరుండి. అది విద్యాలయానికి సంబంధించిన వారిది) విశాఖ జిల్లా కేంద్రగ్రంథాలయం పూర్తా మార్కెట్‌లోఉన్నప్పుడు ప్రక్కన ఒక మేడపైనుంది. నగరంలోనివారులకు ఇది చేస్తున్న సేవ చాలా తక్కువ.

విశాఖవాసుల సమస్యలలో పైన పేర్కొన్నవి కొన్నిమాత్రమే. ఈ వ్యాస పరిధిలోకి రానివి సురెన్నో ఉండవచ్చును.

అసలు విశాఖపట్టణజనులు దురదృష్టవంతులేమో! ఉక్కు ఫ్యాక్టరికోసం లెక్కలేని కలలుగన్నారు! అదిగిప్పటివరకు రాలేదు (ప్రత్యేకాంధ్ర పస్తే విశాఖపట్టణం ఆంధ్ర రాజధాని కావచ్చుననుకొన్నారు! అదీ జరుగలేదు.

మరి ఇటువంటి మరో (!) నగరాన్ని 'అభాగ్యనగర'మనడంఅతిశయోక్తికాదేమో!

-మహాభాష్యం.న.శ్రీహరేష్

ఇందిర కాంస్య ప్రతిమకు విదేశీ ద్రవ్యం మంజూరు!

గాంధీనగర్, ఏప్రిల్ 5: శ్రీమతి ఇందిరా గాంధీ కాంస్య ప్రతిమ ప్రతిష్ఠాపనకు అర్థికశాఖ గల ఫిబ్రవరిలో రు. 270 వేల మేరకు విదేశీ ద్రవ్యం అర్థ సంబారు చేసిన విషయమై దర్యాప్తు నేరుకాలని జనతాపార్టీ నుపోర్కాష్ట్ర శాఖ కార్యదర్శి (శ్రీ రాజ నారాయణ్ కోరారు. ఆయన ఒక ప్రకటనలో చూస్తూ, ప్రజలు సంత పొట్టనగా ఏడిన ద్రవ్యాన్ని ప్రజల అర్థాన్ని జుగుప్సకున్న తమలంలో ఏడిన ద్రవ్యదుర్వినియోగం జరగడం, దానికి ఆ.శా.సం. సంఘం తాలాకు చేంద్ర ప్రదాన విభాగానికి సంబంధం పుండడం ఇప్పుడు బయటపడిం దని రెచ్చిపోరు.

గోఖలేపై ఆరోపణల దర్యాప్తుకు ప్రజ్ఞావళి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి (శ్రీ గోఖలేపై నివరాలలో కూడిన ఆరోపణలను తెలియ బరచవలసిందిగా కోరుతూ దేశంలోని నివిధ న్యాయవాద సంఘాలకు ఒక ప్రశ్నావళిని పంపించాలని సుప్రీంకోర్టు న్యాయవాద సంఘం 3 వ తేదీన జరిగిన సమావేశంలో నిశ్చయించింది.

గోఖలేపై ఆరోపణల దర్యాప్తుకు ఇటువంటి నిర్ణయం న యదార్థనిష్ఠయాల సేరణ సంఘం తొలి సమావేశం 3 వ తేదీన జరిగింది. శ్రీ పి. కె. దఫ్తరీ అధ్యక్షత సమావేశం.

జనతా-ప్రజాతంత్ర పార్టీ గ్రామ స్థాయీ సంఘాలు

భద్రాచలం, ఏప్రిల్ 4: ఇక్కడ జరిగిన ఇటీవల ప్రజాతంత్ర— జనతాపార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశంలో పార్టీని బలపర్చడానికి గ్రామస్థాయీ సంఘాలు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించుకున్నారు.

గ్రామ స్థాయీ సంఘాలను ఏర్పాటు చేసి కార్యక్రమాలను అమలుపర్చడానికి క్రిందివారితో సంధాన కర్తల కమిటీలను నియమించాలని సమావేశంలో తీర్మానించారు.

వాజేడు నగరం— శ్రీయుతులు దంతులూరి సత్యనారాయణరాజు, వర్మజాలా (చెరుకూరు) డి. ఎ. సి. ఎస్. వర్మ (చెరుకూరు)

వెంకటాపురం నుండి వెట్రాపురం — శ్రీయుతులు పి. డి. ఎస్. సత్యనారాయణరెడ్డి, ఎ. గోవిందరాజరెడ్డి, జె. శాంతారావు.

రామచంద్రాపురం నుండి ఎదిరా—శ్రీయుతులు పి. రామారావు, కె. రామారావు, కేసిరావు, ఎడ్ల రమణ, దనిసేని కమల.

చర్ల ప్రాంతం — శ్రీయుతులు వి. సూర్యప్రకాశరావు, కె. వెంకటరావు, ఎం. శాంతమూర్తి, పి. సత్యనారాయణ, ఎస్. సుబ్బారావు.

తేగడ ప్రాంతం— శ్రీయుతులు పైనాగేంద్రయ్య, వి. వెంకటావతిరాజు, ఎం. వెంకయ్య.

పర్ణశాల ప్రాంతం — శ్రీయుతులు ఎ. వెంకటముత్యం, డి. అప్పల నరసింహారాజు, ఎం. శ్రీహరిరాజు.

దుమ్ముగూడెం ప్రాంతం — శ్రీయుతులు కె. సుందరరామ క్రిష్ణారావు, కె. సత్యనారాయణమూర్తి, జీరా అప్పారావు, కర్రి అప్పారావు, మజ్జి రాములు.

భద్రాచలం ప్రాంతం— శ్రీమతి వి. వాణీరమణారావు, శ్రీయుతులు పి. వెంకటేశ్వరరావు, కె. క్రిష్ణమూర్తి, వి. సత్యనారాయణరాజు, పి. పద్మనాభరావు, ఎం. రామస్వామి బాబు, డా. టి. వీరరాఘవయ్య, డా. నరసింహం, డా. ఎం. ఎస్. రావు, డి. గోపాలరావు.

వెంకటరెడ్డిపేట ప్రాంతం — శ్రీయుతులు ఎం. వెంకటరమణ, వి. పుష్పయ్య, వి. అప్పయ్య.

నెల్లిపాక ప్రాంతం— శ్రీయుతులు వి. వెంకటరత్నం, జి. వాగలింగం, కె. వెంకటరత్నం, చంద్ర లక్ష్మయ్య

ఈ పైన నియుక్తులయిన కన్వీనర్ల కమిటీలు ఏప్రిల్ 1 నుండి 12 లోగా యీ సంఘాలను ఏర్పాటు చేసి, ఏప్రిల్ 15 లోగా తమ నివేదిక స్థానీయ కార్యనిర్వాహక కార్యదర్శి అయిన శ్రీ ఎం. ఆర్. కె. చౌదరికి రిపోర్టు అందజేస్తారు.

ఏప్రిల్ 16 నుండి 22 వరకు వివిధ గ్రామ స్థాయీ సంఘాల కార్యాలయాలను తెరచి కార్యక్రమాలను ఊపందుకుంటే తగు విధంగా తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకోవలసిందిగా శ్రీ ఎం. ఆర్. కె. చౌదరికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ చిన్న వార్తాపత్రికల సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 5: నగరంలోని చిన్న వార్తా పత్రికల సంపాదకులు ఇటీవల భక్కడ సమావేశమై 'ఆంధ్రప్రదేశ్ చిన్న వార్తా పత్రికల సంఘం'ను ఏర్పాటు చేసుకొన్నారు. ఈనెలలో రాష్ట్ర స్థాయిలో సదస్సు నిర్వహించాలని తీర్మానించారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖామంత్రి శ్రీ ఎన్. కె. అద్వాని, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, ఆర్థికమంత్రి (శ్రీ పి. రంగారెడ్డి, ప్రభృతులు పాల్గొనగలరని భావిస్తున్నారు.

ఈ సదస్సును ఘనంగా జరుపటానికి ఈ క్రిందివారితో అడ్—హాక్ కమిటీ ఏర్పాటయింది.

అధ్యక్షుడు: శ్రీపి. పద్మనాభం(గోల్కొండ న్యూస్‌పేపర్), ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. సుబ్రమణ్యం (సుప్రభాతం), కోశాధికారి: శ్రీ పరిపూర్ణేంద్ర విద్యార్థి (రాష్ట్ర నాయక్) శ్రీ బి. శ్రీరాములు (నవోదయం).

సిమ్లా, ఏప్రిల్ 5 : ఇక్కడకు 137 కి. మీ. దూరంలో అంధారి దగ్గర బస్సు ఒక దొడ్డి గోతిలో పడగా అందులోని 17 మంది వ్యక్తి చెందారు. 22 మందికి గాయాలయ్యాయి. అందులో నిద్దరుగురికి తీవ్రంగా దెబ్బలు తాకినట్టు తెలుస్తోంది. కండక్టరు కూడా వ్యక్తి చెందాడు.

చిత్ర సమీక్ష

మనవడికోసం

ఆల్టర్ భానుమతి అమ్మమ్మ కథలతో కాలక్షేపాన్ని కంగజేస్తూంటే ముఖ్యంగా సినిమాలకోసం ప్రాణే కథలలో సామాన్య ప్రేక్షకులకు ఎంతో వినోదం లభిస్తుంది. పద్మశ్రీ భానుమతి నటనకు, గాత్రానికి ప్రథమ తాంబూలం ఇచ్చే అవార్డులయినా ప్రేక్షకులుకూడా తాలాలుందిఉన్నారు. శ్రీమతి భానుమతి జైత్రయాత్ర చేసే చిత్రాలలో ఈ రెండు వర్గాల ప్రేక్షకులను సంతృప్తిపరచే అంశాలు చాలా ఉంటాయి. భరణీ పిక్చర్స్ వారి తాజా చిత్రం మనవడి కోసం హాస్య, సంగీత ప్రధానమయిన చిత్రం. హాస్యానికి ప్రాధాన్యం యిస్తూనే ప్రతి సన్నివేశాన్ని అతీతమైన పద్ధతిలో తీరస్థాయికి చేర్చడం దర్శకురాలిగా శ్రీమతి భానుమతి ప్రత్యేకత.

చిత్రంలో కథ కంటే స్త్రీలకు ఇష్ట అప్పు పూర్ణమ్మకు అర్థంటుగా ఒక మనవడు కావాలి. ఏకయిక పుత్రరత్నం (శ్రీధర్ చేసుకుంటేగాని ఈ కోర్కె తీరదు. మూడు తాగానే పారిపోయే శ్రీధరాన్ని ఒప్పించి పెళ్లి కన్నుంది. లక్ష్మి మనవడా మంచిదే అయినా

మంగమ్మ మాటలు విని అన్ని విరోధాలు మాత్రలు చేసుకుంటుంది. ఇది తెలిసి అన్నపూర్ణమ్మ కాశీవాసానికి వెళ్లి కోడలుపు గెంటివేస్తుంది. లక్ష్మి తల్లి లక్ష్మిని చిత్రాన్ని చేసి ఆస్తిని అగలకు తీసికొనిపోతుంది. లక్ష్మికి జనలు పిల్లలు పుట్టే అవకాశం లేదని డాక్టరు చెబుతుంది. మనవడి కోసం వేణుగోపాలుడికి మొక్కుకున్న అన్నపూర్ణమ్మ గుండెల్లో తాయిపడింది. అన్నపూర్ణమ్మ కోర్కె తీరడం కోసం లక్ష్మి ఒక ఉపాయం కనుగుంటుంది—

మనవడికోసం ఆరాటపడే అన్నపూర్ణమ్మగా శ్రీమతి భానుమతి తన నటనాపిడ్డ మంచిన నటనతో, మాటలు ఉచ్చారణ తీరుతో ప్రేక్షకులను కదుపుతుంది. అన్నపూర్ణమ్మ కొడుకులు అవర్గగా కూడా శ్రీమతి భానుమతి నటించి సంగీతంలో తమకు గల ప్రజ్ఞను మరోసారి నిరూపించుకున్నారు. లక్ష్మిగా కొత్త నటి విజయశాంతి అక్కడక్కడ నటనను ప్రదర్శించింది. తెలుగు సీరియల్‌గానికి అందంతోబాటు నటన ఉన్న ఒక మంచి నటిని పరిచయం చేసిన దర్శకురాలిని అభినందించాలి. శ్రీధరాగా (శ్రీధర్, అన్నపూర్ణమ్మ మేనకోడలుగా రోజారమణి, లక్ష్మి తల్లిగా సుందరీబాయి నటించారు. బగ్స్ పద్మనాభం, విజయభాను, చాయాదేవి పాల్గొన్న సన్నివేశాలు క్రింది తరగతులు ప్రేక్షకులకు బాగా నచ్చుతాయి. బాబ్రి కొంచెం పరిపక్వత చూపి ఉండాల్సింది.

స్త్రీయ సంగీత దర్శకత్వంలో శ్రీమతి భానుమతి పాడిన ఆనంద భవనం తుమునా తీరంలో. ... కృష్ణా రారా బా కోరిక తీర ఉషా ఉతుప్‌తో కలిసి భానుమతి పాడిన ఆంగ్ల గేయం పెన్ మే కమ్, పెన్ మే గో జానకిపాడిన బంగారు ఊయలలో అందాల పిల్లవెళ్లి ఊగేటి వొ రాజా పాటలు శ్రావ్యముగా ఉన్నాయి. భానుమతి, పి. లీల పాడిన నృత్యగేయం వేగాన్ని ప్రేక్షకులు అందుకోలేకపోవచ్చనిపిస్తుంది. డి.వి. నరసరాజా మాటలు నవ్వులపువ్వులను వెదజల్లుతాయి.

పద్మశ్రీ భానుమతి అభిమానులకు అనందాన్ని కలుగజేసే మనవడి కోసం చిత్రాన్ని ఒంటరిగా చూసినా కూడా స్నీనెస్ ఖజ్ సట్ ఎ గుడ్ ఎన్టెర్ అని అనిపించదు. దీనిని పవయుగా ఫిలిమ్‌వారు విడుదల చేశారు.

[వెంకట్రావ్

తిరుమలపై రాత్రి 8 గంటలకే బస్‌లు బంద్: యాత్రికుల బాధ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఏప్రిల్ 5: ఆదివారం సెలవు రోజున వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన పెద్ద జనసమూహం, తిరుమల నుంచి తిరుపతికి పోయే బస్సులను రాత్రి 8 గంటలకే నిలిపి వేయటం వల్ల వారి అగచాట్లు పడవలసి వచ్చింది. బట్టాడేయటానికి కారణం ఏమిటో తెలియలేదు.

గత మూడునాలుగు రోజుల నుంచి బస్సులను రాత్రిళ్లు చాలా శీఘ్రంగానే ఆపివేయటం జరుగుతున్నది. నిన్న అదివారం కావటంవల్ల తిరుమలకు చాలా మంది జనం వచ్చారు. సాయంత్రం స్వామి దర్శనం చేసుకొన్న వారు, కాటేజీలు ఖాళీచేసి తిరా బస్సు స్టాండుకు వెళిన యాత్రికులు రాత్రి 8 గంటలకే బస్సు సర్వీసులు ఆపివేసినటు తెలిసి నిస్తుపోయారు. ఆకాశం చూసుకొని టాక్సీ డ్రైవరు చార్జీలు విపరీతంగా పెంచివేశారు. అంత హెచ్చు చార్జీలు యివ్వలేని వారు సామానులోను పిలా జేలా లోను పాట్‌హారమ్ మీదనే రాత్రిఅంతా గడపవలసి వచ్చింది.

తిరుపతి—తిరుమల మధ్య బస్సులు నడుపుతున్న తిరుపతి రవాణా సంస్థ, ఒత్తిడిఅంతగా లేనప్పుడు బస్సులను రాత్రిళ్లు శీఘ్రంగా ఆపివేయటంలో అర్థంవుంది. కాని సెలవు రోజైన ఆదివారంనాడు అంత పెద్ద జన సమూహం కొండమీదినుంచి క్రిందికిదోవటానికి ఆత్రంగా వున్నప్పుడు అట్లా ఆపివేయటం యాత్రికులను యిబ్బందిపెట్టినటు అవుతుంది.

టన్నుల బొగ్గు ఉత్పాదన చేయగా, 1976—77 లో అంతమైన ఆరిక సంవత్సరంలో 82,97,657 టన్నులు ఉత్పాదన అయింది.

విబంధ దేశాల ఆర్థికాభివృద్ధి: వాజపేయీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: విబంధ దేశాలు తమ ఆర్థికాభివృద్ధికి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ అతల్ బిహారీ వాజపేయీ చెప్పారు.

శనివారం యిక్కడ సమావేశం కాబోతున్న విబంధ దేశాల సంయోజిత విభాగపు విదేశాంగ మంత్రులు అలాంటి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తారని ఆశిస్తున్నటు యీ సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన క్యూబా విదేశాంగమంత్రి శ్రీ ఇసిరోహో మార్టిమియర్ కాసియోలీ సోమవారం ఉదయం యిక్కడ విమానాశ్రయం వద్ద స్వాగతం చెబుతూ శ్రీ వాజపేయీ తెలియ జేశారు. 'విబంధ దేశాల ఆర్థికాభివృద్ధికి మనము ఒక కార్యక్రమాన్ని రూపొందించుకొని దానిని అమలు జరపటానికి గట్టిగా కృషి చేయాలి' అని శ్రీ వాజపేయీ ఉద్బోధించారు.

సింగరేణి బొగ్గు గనులలో 12.77 శాతం అభివృద్ధి

కొత్తగూడెం, ఏప్రిల్ 4 : ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి బొగ్గు గనుల సంస్థ 1976—77 సంవత్సరానికి బొగ్గు ఉత్పాదనలో 12.77 శాతం అభివృద్ధిని సాధించింది.

గతసంవత్సరంలో 73,57,98 టన్నులు

మన ప్రధాని శ్రీ మొరార్జీ

ఆర్యా, మన ప్రధాని శ్రీమొరార్జీ సర్వ ప్రపంచమును పాలించగలసమర్థుడు, నిష్కళంక చరిత్రుడు, నిరాడంబరుడు, విద్యాధనుడు, వివేకవంతుడులయిన శ్రీ దేశాయ్ ఏనాడో మన వాయకుడైపోయి ఈపాటికి ఎన్నో విషయాలలో ఎన్నదగినయితరదేశాల కంటె మనదేశం మిన్నగా ఉండేదనిపిస్తున్నా ఆంధ్ర రాష్ట్రేతర రాష్ట్రములు (1,2 తప్ప మిగిలినవి) సరిగా గుర్తించి నిజమైన పోషణం, ఆదరణమైన తెలిపి ఉపయోగించిన కారణంగా, శ్రీ జయప్రకాశ్ నిండు మనస్సుతో ఆశీర్వదించినకారణంగా భారతదేశానికి ఎదురుకలేని నాయకుడుగానిలబడగల్గిన మేరు సమానుడిరూపొందాయన. శ్రీజయప్రకాశ్ అభిప్రాయామనుగుణ్యంగా మన ప్రధాని, తదితర మంత్రులు ప్రవర్తించి భారతమాతకు శాంతిని చేకూర్చుటకు త్రికరణశుద్ధిగాప్రసిద్ధులవవలసిందిగా కోరుకున్నాను.

'ఉదయాన్న కళాదిత' 'పారాశర్య రత్న' శ్రీపాదరాయాంజనేయ శాస్త్రి, పోతరాజు గుడివాడ, తెనాలి.

త్రాగేనీటి తగాదాలు

ఆర్యా, మా శ్రీరామనగర్‌నందు నుంతి నీటికొరకు ప్రతిదినము ఒక చిన్న యుద్ధము ఇరుగుతుంది. మా శ్రీరామనగరుకంటేటికి కలిసి కొండకుళాయిలుయున్నవి. కావున ఇక్కడ ప్రజలు మంచినీటికొరకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్నిసారు కొట్టాడి పోలీసు స్టేషనులకు వెళ్ళిన సంఘటనలు కూడా యున్నది. కావున పై అధికారులు ఈ విషయమును శ్రద్ధతో గమనించి తగినన్ని మంచి నీటి కళాయిలు వేయిస్తారని కోరుచున్నాను

కె. దేవభూషణం, 49 50ఎ.ం.352
శ్రీరామనగరు, కర్నూలు—2.

శ్రీరామనవమి-కరెంటు

ఆర్యా, మా గ్రామమున గత 15 రోజులుగా వగలు 12 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు కరెంటు సరఫరా నిలుపుదేయడం పడుతుంది కాని 29—3—77న అనగా శ్రీరామనవమి రోజున తెల్లవారుజామున 6 గంటలకే సరఫరా నిలుపుదేయుటమూలంగా

లేఖలు

భద్రాచలంనెలో శ్రీ సీతారామ కల్యాణ వేడుకను కనులతో చూచుటకు అవకాశములేని పిన్నలు, పెద్దలు ఆ రోజున శ్రీ సీతారామ కల్యాణ ప్రత్యేకవ్యాఖ్యానం(కరెంటురేడియోలు ఉన్నవారు మాత్రం) రేడియోలో చెవులతో వినిమనస్సులో సీతారాములవారికల్యాణమంటపమును నృష్టించుకొని ఆ మంటపములో సీతారాములు వారి అనిముత్యములు తలంబ్రాలువ్యాఖ్యానమునవిని మనవిరా అనగ్రహించి తృప్తి పడుటకు అవకాశము కలుగుచేసిన ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి నాదాక మనవి. ఇంకక ముందు యిటువంటి ప్రత్యేక వ్యాఖ్యానము రేడియో ప్రోగ్రాములు ఉన్నప్పుడు కరెంటు సరఫరాను ఏ విధమైన అంతరాయం లేకుండ చూడాలని ఆశిస్తాను.

బొప్పన బాలేశ్వరరావు, ప్రాజెక్టు నిస్సు, అత్తిలి—534134.

ఒక సమూధానం-రెండు ఉత్తరాలు !

ఆర్యా, సంక్రాంతికి నేను వ్రాసిన చిన్న వ్యాసం మీద ఉగాది వరకూ కూడా ఉత్తరాలు రాదడం నంతోషదాయకం. నేను వ్రాసిన ఒక ఉత్తరానికి రెండు సమాధానాలవచ్చాయి గురజాడను నమ్మదయంతో అర్థం చేసుకున్న వాళ్లలో నేనుగూడ ఒకణ్ణని వర్ణేళాయి నాకికి మనవి. నాకు గురజాడ తెలుగు రచయితల్లో ఒకడుగా కనబడ్డాడేగాని, దేశభక్తుడుగా మాత్రం గోచరించలేదు.

శ్రీ అప్పారావుగారు నేటి ఒక రకపుఅభ్యుదయ భావాలు చెప్పేవారికి ప్రతినిధిగా ఉత్తరాలు వ్రాస్తున్నారు. మనదేశాన్ని మనపొంత పద్ధతులో సంస్కరించుకోవడం ఇష్టంలేని వర్గమిది. రష్యా, చైనాలు వీరికి ఆదర్శం. 'స్వర్గీయ విశ్వనాథ' అని అప్పారావుగారు వ్రాశారు. అంటే వీరికి స్వర్గంయిగాక నరకం ఉన్నటుంది. "విశ్వనాథవారి భావాలకు ఏకైక ప్రతికగా నిల్చిన సాంబశివరావుగారూ"

మన ప్రధాని శ్రీ మొరార్జీ నర్వ ప్రపంచమును పాలించగలసమర్థుడు, నిష్కళంక చరిత్రుడు, నిరాడంబరుడు, విద్యాధనుడు, వివేకవంతుడులయిన శ్రీ దేశాయ్ ఏనాడో మన వాయకుడైపోయి ఈపాటికి ఎన్నో విషయాలలో ఎన్నదగినయితరదేశాల కంటె మనదేశం మిన్నగా ఉండేదనిపిస్తున్నా ఆంధ్ర రాష్ట్రేతర రాష్ట్రములు (1,2 తప్ప మిగిలినవి) సరిగా గుర్తించి నిజమైన పోషణం, ఆదరణమైన తెలిపి ఉపయోగించిన కారణంగా, శ్రీ జయప్రకాశ్ నిండు మనస్సుతో ఆశీర్వదించినకారణంగా భారతదేశానికి ఎదురుకలేని నాయకుడుగానిలబడగల్గిన మేరు సమానుడిరూపొందాయన. శ్రీజయప్రకాశ్ అభిప

మారుతి కంపెనీకి క్రేన్ల కాంట్రాక్ట్‌పై సమగ్ర విచారణ: బహుగుణ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: మారుతి హెవీ వెహికిల్స్ సంస్థకు ఇచ్చిన కొన్ని కాంట్రాక్టులపై లోకసభలో మంగళవారం పెద్ద రభస జరిగింది.

ఈ వ్యవహారంపై కూలంకషంగా దర్యాప్తు జరపాలన్న సభ్యుల కోరికను ప్రభుత్వం కాదనదని పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ సూచించారు.

నూనె సహజ ఇంధనాల సంస్థకు మారుతి సంస్థ కొన్ని క్రేన్లను, ట్రక్కులను సరఫరా చేసింది. ఆర్థికశాఖ ఇచ్చిన సలహాను కూడా కాదని ఈ సంస్థకు కంట్రాక్టు ఇవ్వడం జరిగిందని పలువురు సభ్యులు అన్నారు.

సభ్యుల అభిప్రాయాలను, తమ అభిప్రాయాన్ని ప్రధానమంత్రికి తెలియజేయగలమని శ్రీ బహుగుణ హామీ యిచ్చారు.

ప్రభుత్వం ఈ వ్యవహారంలో క్షుణ్ణమైన దర్యాప్తును జరిపించవచ్చునని తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

సభలో దాదాపు 20 నిముషాలు సేపు ఈ కాంట్రాక్టుల వ్యవహారంగురించి ప్రశ్నలపర్వం జరిగింది. ఈ కాంట్రాక్టులను ఇవ్వడంలో రాజకీయంగా అత్యున్నత స్థాయిలో లోక్యం వున్నదని శ్రీ మధులిమాయే అన్నారు. ఈ పరికరాలను సరఫరా చేసిన విదేశీ సంస్థలు మారుతి సంస్థకు విదేశీ మారకంలో కమిషన్ చెల్లించగలదని, దానిని విదేశీ బాంకులలో వేశారని ఆయన చెప్పారు.

ఆర్థికశాఖ, పెట్రోలియం శాఖ అధికారులు ఈ కాంట్రాక్టులు ఇవ్వడానికి అత్యంత అర్హులు. లిపార, ఈ అభ్యంతరాలను ఈ రెండు శాఖల మాజీ మంత్రులూ తోసిపుచ్చారని శ్రీ జ్యోతిర్మయి బోసు (మార్క్సిస్టు) తెలిపారు. వారు వ్రాసిన క్వాడెయిల్ నోట్ వ్రతులు తమవద్ద వున్నాయని వాటి సభముందు వుంచగలమని ఆయన చెప్పారు. ఆ పత్రాలను సభ ముందుంచడానికి అనుమతి నిచ్చే ముందు సభాపతి వాటిని పరిశీలిస్తారని ఉప సభాపతి చెప్పారు

నూనె సహజ ఇంధన వాయు సంస్థ, పెట్రోలియం మంత్రిత్వ శాఖల అధికారుల అభ్యంతరాలను ఖాతరు చేయకుండి కాంట్రాక్టులను ఇవ్వడం జరిగిందని మంత్రి అంగీకరించారు అందువల్ల అధికారులను తప్పు పట్టడానికి వీలు లేదని చెప్పారు

ఎనిమిది మొబైల్ మవుంటెడ్ క్రేన్లు కురాఫెరాకు నూనె, సహజ ఇంధన సంస్థకు (ఓ.ఎన్.జి.సి.) కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, మారుతి సంస్థతో నాలుగు సంవత్సరాలు కాంట్రాక్టు కుదిరిందని ఆయన చెప్పారు.

ఈ కంపెనీలో రు. 1.58 కోటు, రు. 1.62 కోటు, రు. 1.74 కోటు మొత్తాన్ని పెట్టుబడి పెట్టారని, మారుతి సంస్థ ఇచ్చిన రేటు రు.1.76 కోట్లు అని ఆయన చెప్పారు. వున్నవాటిలో తక్కువ కాంట్రాక్టు రు.1.70 కోట్లుకు ఓ.ఎన్.డి.సి. కి లాభం చేయదలుచుకున్నదని, ఈలోగా మారుతి సంస్థ తన రేటును రూ. 1.76 కోట్లనుంచి 1.70 కోట్లకు తగ్గించిందని ఆయన చెప్పారు. తక్కువ కాంట్రాక్టు కాంట్రాక్టు ఇవ్వలేదని అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదని శ్రీ బహుగుణ అంగీకరించలేదని, మారుతి సంస్థ సరఫరా చేసే డెనాగ్ క్రేన్లు వున్నవాటిలో చౌకైనవి కాకపోయినా వారికే కాంట్రాక్టు ఇవ్వాలనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారని శ్రీ బహుగుణ తెలిపారు. దీనికి ఆర్థిక శాఖ కూడ ఈ అభిప్రాయాన్ని అంగీకరించిందని, ఆ తరువాత మారుతి సంస్థకు ఆర్డరు వ్యవహరించిందిగా హెచ్.ఎన్.జి.సి. ని కోరడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఆ తరువాత ఈ సంవత్సరం మార్చిలో క్రేన్ల విడి భాగాలకోసం రు. 29.27 లక్షల రూపాయల ఆర్డరును కూడా మారుతి హెవీ వెహికిల్స్ సంస్థకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

అసలు ఓ.ఎన్.జి.సి. కి ఆ పరికరాలు అవసరమా కాదా అని తప్పటి ప్రధాని కుమారుడు సంజయ్ గాంధి సంస్థ అడమేనా కాంట్రాక్టులు ఇవ్వడానికి కారణం అనే రెండు సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని శ్రీ బాసు అన్నారు. ఈ క్రేన్ల నిర్మాణంలో 21 శాతం సంజయ్ గాంధికి కమిషన్ వచ్చిందని ఆయన చెప్పారు.

24 ట్రక్కుల కొనుగోలుకు సంబంధించి ఓ.ఎన్.జి.సి. ప్రకటించిన రెండురు 'కాదు మారుతి సంస్థకే ఇచ్చిన మాట నిజమేనా ఆ శ్రీ సుబ్రమణ్యం స్వామి అడిగారు

దీనికి సంబంధించిన సమాచారం తమవద్ద లేదు ఆ సమాచారాన్ని తెప్పించి అందజేయగలమని మంత్రి చెప్పారు.

రోడు రోలర ఆరరును కూడా మారుతి సంస్థకు ఇచ్చినమాట నిజమేనా అని శ్రీ కన్వర్ లాల్ గుప్తా (జనత) అడిగారు.

హెలికాప్టర్ విమానాల గొడవ రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చింది.

హెలికాప్టర్ విమానాల దిగుమతి వ్యవహారంలో మారుతి సంస్థ పాత్ర ఏమిటి అనే విషయంపై పరిశీలన జరిపించగలమని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ పి. ఎల్. కాకిక్ హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌నుంచి జనతాలోకి...

అనంతపురం, ఏప్రిల్ 5: ఈ పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. బాయన్న తాను, తమ సహచరులు 500 మంది కాంగ్రెసును వదలి జనతాలో చేరినట్లు ప్రకటించారు.

మాదేరు సంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి, మరి 32 మంది సర్పంచులు కాంగ్రెసును వదలి జనతాలో చేరినట్లు ప్రకటించారు. ఈ సర్పంచులలో ఈ దిగువవారు వున్నారు. ఎర్రయుల, కె. వెంకటరెడ్డి, కె. వెంకటరమణ రెడ్డి, బి, వేణుగోపాలరావు, కె. రామిరెడ్డి, వారాయణప్ప, చిన్నారెడ్డి, యెర్రి నాగప్ప, పాపుంటిరెడ్డి, ఎం. నాగిరెడ్డి, అదినారాయణ, పక్కీరురెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, వేములరెడ్డి,

ఆలంతపురం వర్క ప్రముఖుడు ప్రముత్యాల బోని కొండయ్య కూడా జనతాలో చేరారు. (వ్య. వి.)

దారిద్ర్యం భరించలేక తల్లితండ్రుల, చెల్లెళ్ల హత్య

కాట్మండు, ఏప్రిల్ 5: మరణం ఆసాతయాతనావహం. దారిద్ర్యం యావజ్జీవ తీవ్ర వేదనాకరం అన్నారు ఆవేదన తీవ్రత ఆనే నెర్రితలలు వేస్తుంది. ఎంతటి మూతుకు చర్యలనైనా చేయిస్తుంది.

ఇక్కడికి 180 కిలోమీటర్లదూరంలో గల రాజు బిరాజు జిల్లాలోని ఎక్సిజ ఆఫీసులో పనిచేస్తున్న రామ్ ప్రసాద్ కిర్తా వయస్సు 27. నెల జీతం రు. 160. తల్లి, తండ్రి, పెళ్లాం, పిల్లలూ, చెల్లెళ్లూ అందరూ కలసి 11 మందికుటుంబ సభ్యులు. తండ్రి వయస్సు 66. తల్లి వయసు 52. సంవత్సరాని కొక బిడ్డను కనటం ఆ తల్లి ఇంకా మానలేదు.

ఏమి చేయాలి. మునలి తల్లి మళ్ళీ గర్భం ధరించింది. కొడుక్కి మతి పోయింది.

కుటుంబ భారాన్ని భరించటం దుస్సహమైన కొడుకు దుస్సాహసానికి పూనుకున్నాడు. తల్లి తండ్రులకూ, నలుగురు చెల్లెళ్ళకు మత్తుమందు ఇచ్చాడు. ఆ తరువాత వారందరినీ కత్తితో పరుసగా పొడిచి చంపాడు.

మత్తుమందు తీసుకోకుండా తప్పించుకొన్న ఒక చెల్లెలు ద్వారా కథ బయట పడింది.

ఎమర్జెన్సీ చట్టాలపై దర్యాప్తునకు ఉన్నతాధికారసంఘం: శాంతిభూషణ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశింపబడిన సమగ్ర బిల్లును ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతి భూషణ్ లోకసభలో హామీ ఇచ్చారు.

బిల్లును రూపొందిస్తున్నప్పుడు 42వ రాజ్యాంగ సవరణను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని ఈ విషయమై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన తెల్పారు. వచ్చే సమావేశంలోనే బిల్లును ప్రవేశ పెడతామని తాను ఖచ్చితమైన హామీ యివ్వలేక పోయినప్పటికీ అందుకు గట్టి ప్రయత్నం జరుగుతుందని ఆయన తెలియ జేశారు.

నెమకటి ప్రభుత్వం అత్యవసర పరిస్థితి కాలంలో తీసుకు వచ్చిన చట్టాలన్నిటినీ సమీక్షించడానికి ఉన్నతాధి కార సంఘాన్ని నెలకొల్పడం గురించి ఆలోచించడానికి కూడా శ్రీ శాంతి భూషణ్ అంగీకరించారు. ఇటువంటి చట్టాలు 138 ఉన్నాయని, వాటిలో అనేకం నివాదగ్రస్తమైనవిగా ఉన్నాయని ఆయన తెల్పారు. ఎట్టి చర్య తీసుకోవాలో నిర్ణయించు కోవడానికి ప్రభుత్వం వివాదగ్రస్తమైన చట్టాలన్నిటినీ సమీక్షిస్తుందని ఇంతవరకూ ఈ చట్టాల సమీక్షకు అవలంబించాల్సిన పద్ధతి గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ఇందుకు ఒక సంఘాన్ని నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన శ్రీ సమర్ గుహ ప్రశ్నకు సమాధానంగా హామీ ఇచ్చారు.

'మీసా'ను కూలంకషంగా సమీక్షించడానికి, ప్రస్తుత చట్టాలను పరిశీలించడానికి ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం తీసుకున్నదని ఆయన తెల్పారు.

ఈ చట్టాలనే కాకుండా అత్యవసర పరిస్థితిలో రాజ్యాంగానికి చేయబడిన సవరణలను కూడా సమీక్షించాల్సి ఉన్నదని శ్రీ సమర్ గుహ కోరారు. ఇందుకు ప్రభుత్వం జాతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో ప్రభుత్వం ఆమోదించిన కొన్ని చట్టాలు, దొంగరవాణా, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ వ్యాపారం వంటి ఆర్థిక నేరాలను అరికట్టడానికి ఉద్దేశించబడ్డాయని, ఈ చట్టాల విషయంలో కొత్త ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటని శ్రీ కె. అక్కెన్ను (కాం) అడిగారు.

చర్య తీసుకోబడిన ప్రతి వ్యక్తికి కోర్టుకు వెళ్లే హక్కు ఉండాలని న్యాయశాఖ మంత్రి తెల్పారు. ఆర్థిక నేరాలు చేసేవారి విషయంలో ప్రభుత్వం కటినంగా వ్యవహరించాలనుకుంటున్నదని కూడా ఆయన చెప్పారు. ఈ అంశంపై ప్రభుత్వం త్వరలో తగు విధానాన్ని రూపొందిస్తుందని ఆయన తెల్పారు.

వివాద గ్రస్తంగా లేని కొన్ని బిల్లులను సైతం హడావుడిగా ఆమోదించడం జరిగిందని, వాటిని కూడా సమీక్షించాలని శ్రీ పి. జి. మవలంకర్ (ఇం) కోరారు.

సభ్యుని భావాలను తాను అర్థం చేసుకున్నానని, వివాదగ్రస్తంగా లేని కొన్ని చట్టాలను ఆదరాబాదరాగా ఆమోదించడం జరిగి ఉండవచ్చునని, కాని ఈచట్టాలలో అంశాలు పట్ల ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఆమోదాన్ని తెల్పి ఉంటే వాటిని సమీక్షించడంలో అర్థం ఉండదని శ్రీ శాంతిభూషణ్ తెల్పారు.

అత్యవసర పరిస్థితిలో ఒకసారి మరి మరో చోటికి బదిలీ చేయబడిన హైకోర్టు న్యాయమూర్తులను తిరిగి వెనుకటి స్థానానికి బదిలీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ న్యాయమూర్తులను వారి అనుమతి తీసుకోకుండా బదిలీ చేయడం జరిగింది.

ఇప్పుడు వారి అనుమతి తీసుకున్నవనేవారిని తిరిగి వెనుకటి పీఠాలకు బదిలీ చేయడం జరుగుతుందని మంత్రి తెల్పారు.

21 మంది హైకోర్టు న్యాయమూర్తులను అప్పటి విధానానికి అనుగుణంగా బదిలీ చేయడం జరిగిందని, వారిలో ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులుగా బదిలీ చేయబడ్డారని ఆయన చెప్పారు. అత్యవసర పరిస్థితిలో బదిలీ చేయబడిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ముగ్గురున్నారు.

మంత్రి బదిలీ చేయబడిన ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల జాబితాను ప్రకటించారు.

వీరిలో ప్రధాన న్యాయమూర్తులు శ్రీ ఎస్. వోబులరెడ్డి, బి.జి. దివాన్, న్యాయమూర్తులు శ్రీ సి. కొండయ్య, శ్రీ జి. ఆర్. పిరుద్‌లాల్.

కాంగ్రెస్‌నుంచి గుజరాత్ నాయకుడి రాజీనామా

అహ్మదాబాదు, ఏప్రిల్ 5: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గుజరాత్ శాసన సభ్యుడు శ్రీ పి. షా కాంగ్రెసు పార్టీ సభ్యత్వానికీ, శాసన సభ్యత్వానికీ రాజీనామా చేశారు.

కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న సంఘటనలను చూసి కలత చెందానని ఆయన అన్నారు. ఇప్పుడు లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చినందువల్ల పార్టీనుంచి తప్పుకోదలుచుకున్నామని చెప్పారు.

పెట్రోలియంగొట్టపుమార్గాల చట్టం సవరణకు బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: దేశంలో ఒక స్థలం నుండి మరో స్థలానికి పెట్రోలియంతోపాటు ఇతర లోహాలను రవాణా చేయడానికి గొట్టపు మార్గాలను నిర్మించేందుకు స్థలాన్ని సేకరించి వాడుకునే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే బిల్లును కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ లోకసభలో ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు పెట్రోలియం గొట్టపుమార్గాల (స్థలాన్ని ఉపయోగించుకునే హక్కు నిచ్చే) చట్టాన్ని (1962) సవరించడానికి ఉద్దేశింపబడింది. అసలు చట్టం పెట్రోలియం విషయంలో మాత్రమే స్థలాన్ని సేకరించే అధికారాన్ని ఇస్తున్నది. అప్పట్లో గొట్టపు మార్గాల ద్వారా ఒక్క పెట్రోలియంను మాత్రమే రవాణా చేయాలనుకున్నారు కాబట్టి ఆ విధంగా చట్టం చేయబడింది.

శ్రీ ఏ. మహబూబ్ (కాం) బిల్లును ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకించారు. బిల్లును సంబంధించిన లక్ష్యాలు, కారణాల తాలూకు ప్రకటన అసంపూర్తిగా, లోపభూయిష్టంగా, తప్పుదారి పట్టించేదిగా ఉన్నదని ఆయన విమర్శించారు. లోగడ జారీ చేయబడిన ఆర్డినెన్సు స్థానంలో బిల్లును తెచ్చి పెట్టినట్లు ప్రకటనలో తెల్పబడలేదని ఆయన అన్నారు.

సభ్యుడు పేర్కొన్న ఆర్డినెన్సు రద్దు చేయబడుతున్నదని శ్రీ పట్నాయక్ తెల్పారు. సభ్యుడు బిల్లును జాగ్రత్తగా పరిశీలించి ఉంటే ఇందుకు సంబంధించిన అంశం ఆయనకు బిల్లులోనే కనిపించి ఉండేదని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం సేకరించిన స్థలంలో ఏవైనా భవనం లేదా కట్టడం, టాంకు, బావి, రిజర్వాయరు, డాం కట్టినా, త్రవ్వకాలు జరిపినా, చెట్లు నేనా వారిని తొలగించడానికి చట్టంలో వీలు కల్పించబడింది. అయితే అట్టి భవనాలను లేక కట్టడాలను పడగొట్టడానికి దీనిలో వీలు కల్పించలేదు. అధికారుల అనుమతి లేకుండా నిర్మించబడిన ఇటువంటి కట్టడాలను పడగొట్టడానికి చర్యలు తీసుకునే అధికారాన్ని జిల్లా జడ్జి కోర్టుకు ఇవ్వడానికి ఉద్దేశింపబడిన అంశాన్ని కొత్త బిల్లులో చేర్చారు.

కేరళ హోంమంత్రి కరుణాకరణ్‌పై దర్యాప్తుకు విజ్ఞప్తి

(టిరువేంద్రం, ఏప్రిల్ 5)

కేరళ హోంశాఖ మంత్రిగా గత రెండు సంవత్సరాల కాలంలో శ్రీ కరుణాకరణ్ చేసిన అక్రమాలను గురించి దర్యాప్తు జరిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని కేరళ ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఈ విషయం వెల్లడించారు.

ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికలలో కేరళ రాష్ట్రంలో అనేక అన్యాయాలు జరిగాయనీ, వీటినిగురించి కూడా దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు కేంద్రాన్ని కోరనున్నాయనీ ఆయన అన్నారు. పోలింగ్ లోనూ, వోట్ల లెక్కింపులోనూ కూడా అన్యాయాలు జరిగాయని ఆయన అన్నారు.

హౌసింగ్ ఫాక్టరీ చిక్కుల పరిష్కారానికి పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: హిందూస్థాన్ హౌసింగ్ గృహనిర్మాణ సమ్మేళనం(ఫిక్టరీ పరిస్థితిని చక్కబెట్టడానికి సమగ్ర కార్యాచరణ పథకం ఒకటి తయారు చేయబడింది. 1974—75 లో ఉత్తరప్రదేశ్ విద్యుత్ సంస్థలకి ప్రీ కాస్ట్ కాంక్రీటు స్థంభాల సప్లయ్ చేయడానికి ఇవ్వబడిన ఆర్డర్లు అకస్మాత్తుగా రద్దు కావడంతో ఫాక్టరీ చిక్కులకి పడింది.

1975—76 లో ఫాక్టరీ పని చేసిన తీరుకు సంబంధించిన సమీక్ష లోకసభ ముందుంచబడింది. రు. 261 లక్షల ఖరీదైన స్థంభాల సప్లయ్‌కి మొదట్లో ఆర్డర్లు వచ్చాయి కాని ఒక్కరు. 11 లక్షల ఖరీదైన స్థంభాలను మాత్రమే ఫాక్టరీ సప్లయ్ చేసినప్పుడు ఆర్డరు రద్దు చేయబడింది.

కంపెనీ వ్యాపారం తగ్గిపోయింది. దానితో 1955—56 లో కంపెనీ ప్రారంభించబడిన దాదాపు 1973—74 వరకు లాభాలు వస్తున్న కంపెనీకి 1974—75 లో రు. 39.84 లక్షల నష్టం వచ్చింది.

1975—76 లో కంపెనీకి రు. 36.13 లక్షల నష్టం వచ్చింది.

ఇప్పుడీ పరిస్థితిని చక్కబెట్టడానికి తీసుకుంటున్న చర్యలు:—

1. ప్రీ కాస్ట్ కాంక్రీటు రైల్వేస్లీపర్ల సప్లయ్‌కి దీర్ఘకాలిక ఆర్డర్లు ఇవ్వాల్సిందిగా రైల్వే బోర్డును కోరడం. 2. ఫాక్టరీలో పని చేస్తున్న 450 మంది కార్మికులకు ప్రభుత్వ రంగ సంస్థల బ్యాంకు ద్వారా ఇతర సంస్థలలో పనులు చూపించడం. 3. యు. పి. విద్యున్మండలి విద్యుత్స్తంభాల సప్లయ్‌కి ఆర్డరును పునరుద్ధరించేట్టు విద్యున్మండలికి నచ్చచెప్పడానికి మరో ప్రయత్నం చేయడం. వచ్చే రెండేళ్లలో రెండు లక్షల రూపాయల ఖరీదైన విద్యుత్ స్తంభాలను తీసుకోవడానికి యు.పి. విద్యున్మండలి ఈ పథకానికి అంగీకరించింది. 4. ఫాక్టరీ యాజమాన్యాన్ని తన కార్యకలాపాలను లగ్గించుకుని లాభదాయకంగా ఉండే మార్గాలలో మాత్రమే ఉత్పత్తిని సాగించడానికి ఉద్దేశింపబడిన కార్యాచరణ పథకాన్ని తయారు చేయవలసిందిగా కోరడం. 5. ఫాక్టరీ ఆర్థిక బభ్యందులను పరిశీలించి సవరణ చర్యలను సూచించడానికి మంత్రిత్వ శాఖలో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది.

—:o—

హైదరాబాద్, ఏప్రిల్ 5: రాష్ట్రశాసన సభలో జనతా—ప్రజాతంత్రకూటమి సభ్యులు 26 మంది జనతా ప్రధానంగా వ్యవహరిస్తారని సభాపతి శ్రీ రేలా దశరథరామిరెడ్డి ప్రకటించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణవంటి వ్యక్తి అటువంటి మాట అనడం పట్ల శ్రీ పోలంకి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

ఇంతకుముందు కూడ గుజరాత్ శాసన సభను రద్దు చేయించడం మొదట్లో ప్రజాస్వామ్య విరుద్ధమైన సూచన అని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవసింహ్ సోలంకి అభివర్ణించారు. అదే పద్ధతి మళ్ళీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసన సభను రద్దు చేయమని కోరడం ప్రజాస్వామ్య విరుద్ధమైన సూచన అని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవసింహ్ సోలంకి అభివర్ణించారు. అదే పద్ధతి మళ్ళీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసన సభను రద్దు చేయమని కోరడం ప్రజాస్వామ్య విరుద్ధమైన సూచన అని ఆయన అన్నారు.

రాష్ట్రశాసనసభను రద్దు చేయమని కేంద్రానికి సిఫార్సు చేయడానికి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని జనతా ఫ్రంట్ చైతన్యవంతమైన శ్రీ జయప్రకాశ్ నారాయణ దుర్యుక్తంలో ప్రయత్నాలు పోస్తాయని ఆయన అన్నారు.

లూధరన్ హైస్కూలు శతజయంతి

గుంటూరు, ఏప్రిల్ 5: లూథరన్ మోడల్ హైస్కూల్ శత వార్షికోత్సవాలను ఆంధ్ర, లూథరన్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ రజతోత్సవాలను వాగర్థన విద్య విద్యాలయం సైన్స్‌బ్లాక్ ప్రారంభించారు.

ఉన్నత విద్యా డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ సిల్వర్ జూబిలీ ఆడిటోరియంను ప్రారంభించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. జెనరాజేంద్ర ప్రసాద్ నివేదిక సమర్పించారు.

ఉత్సవ సంఘం చైర్మన్ శ్రీ జి. ఎల్. చిన్నీ సభారంభంలో అతిథులకు స్వాగతం చెప్పారు.

చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ అధిపత్యం

హైదరాబాద్, ఏప్రిల్ 5: చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ వైస్‌చైర్మన్ డైరెక్టరు శ్రీ కె. ఎల్. నరసింహారావు నెల రోజులు సెలవుపెట్టి వెళుతున్నారు. భారీ తయారీ సంజీవరెడ్డి సంస్థకు డైరెక్టర్ శ్రీ ఎల్. మాటాకొండయ్య తిరిగి వస్తారు. వెనుకటికూడా ఈ పదవిని కూడా నిర్వహిస్తారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: భారత జీవిత బీమా సంస్థ (ఎల్. ఐ. సి.) 1976 లో మార్చి 30 నాటికి 196.81 లక్షల పాలసీలు మీద రు 16,869.11 కోట్లు ఆర్జించినట్లు ఆ సంస్థ వార్షిక నివేదిక లోకసభలో సోమవారం ప్రకటించబడింది.

స్కూలు పిల్లలలో గుండెజబ్బు: సర్వే వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: తూనగరంలో ఇటీవల జరుపబడిన సర్వేలో స్కూలు పిల్లలలో 1 శాతం మందికి సంబంధించిన గుండెజబ్బులో బాధపడుతున్నట్లు తేలింది.

మరో సర్వేలో 2230 మంది పిల్లలను పరీక్షించగా వారిలో 10 శాతం మందిలో ఈ గుండె జబ్బుకు దోవ తీయగల పిల్ల జ్వరానికి మూలమయిన క్రిములు వుండినట్లు కనుగొన్నారు. ఆ పిల్లల వయస్సు 6—12 మధ్య మాత్రమే. ఈ వ్యాధి చాలా వరకు బాల్యంలోనే ప్రారంభమవుతుంది.

వైద్య పరిశోధనా విషయాల భారతీయ మండలి ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో డా. కె.బి. శర్మ, శ్రీ కె. ప్రకాశ్ ఈ విషయాలు వెల్లడించారు. ఈ ఇరువురూ లేడీ హార్డింజ వైద్య కళాశాలలో ఆచార్యులుగా వున్నారు.

పాటశాల పిల్లలకు ఆరోగ్య సేవల వ్యవస్థను పటిష్టం చేయాలని, వ్యాధులను కనుగొనే పద్ధతులను అందుబాటులో వుంచాలని, ఆదుపు కార్యక్రమాలను విస్తృతం గావించాలని వారు సూచించారు.

నగర వార్తలు

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శ్రీ బి. అచ్యుతరావు రచించిన 'మందారమాల' కావ్యాన్ని బుధవారం సాయంత్రం 6 గం. కు ప్రభుత్వ బాలుర ఉన్నత పాటశాల (సుల్తాన్‌బజార్)లో ఆవిష్కరిస్తారు. అభినవపోతన శ్రీమాన్ వానమామలై వరదాచార్యులు అధ్యక్షత వహిస్తారు.

పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ ఎన్. లూథర్ తలోజు ఉదయం 9 గం. కు 14వ నెంబరు పురపాలక వార్డును తనిఖీ చేస్తారు.

సాయంత్రం 6 గం. కు నారాయణగూడ వై. ఎం. సి. ఏ. లో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ వారి ఆధ్వర్యాన 'రాజకీయ కైదీల విడుదల' అనే అంశంపై సదస్సు జరుగుతుంది. డా. బల్వంత్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీ పి. శ్రీకాంతు (ఎం. ఎల్. ఎ) బి. సత్యనారాయణ రెడ్డి, జ్వాలాముఖి సభలో ప్రసంగిస్తారు

జె.పి. సూచన ప్రజాస్వామ్య విరుద్ధం: సోలంకీ

గాంధినగర్, ఏప్రిల్ 5: రాష్ట్ర శాసన సభలను రద్దు చేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ చేసిన సూచన ప్రజాస్వామ్య విరుద్ధమైన సూచన అని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవసింహ్ సోలంకి అభివర్ణించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక శాసన సభలను వాటి పదవీ కాలం పూర్తికాకముందే రద్దు గావించడంతో సమానమని ఆయన అన్నారు.

ఎమర్జెన్సీ చట్టాలపై దర్యాప్తునకు ఉన్నతాధికారసంఘం: శాంతిభూషణ్





వ్యాపార లేత్యా కొద్దిరోజుల యాత్రకై మీరు పట్నం వదలి వెళుతుంటే వచ్చును, లేదా సుదీర్ఘ సెలవు యాత్ర కావచ్చు. లేదా మరో చోట స్థిరపడడానికి సకుటుంబంగా తరలివెళుతుండవచ్చు.
బంధుమిత్రులంతా మీకు వీడ్కోలు చెప్ప డానికి కంపార్ట్‌మెంటులోనికి వస్తారు.
...అంతే కదలబోతోండగా అనేక సినేలు వ్యర్థ ఆరంభమవుతుంది.
—బంధుమిత్రులు బండి దిగబోతారు.
—చివరిక్షణంలో చేరే ప్రయాణీకులు హడావుడిగా లోనికి రాబోతారు.
—పలితంగా గాయాలు.
—శ్రీదేవీలీలాసులతో దుందగులు కలసిపోతారు.
—సామాను వీడ్కోలు పుచ్చుకొంటుంది.
ఈ గందరగోళంలో అలారం గొలుసు లాగుతారు.
అదిలోనే హంసపాదు. బండి ఆలస్యంగా నడుస్తుంది.
అసలిదంతా అరగాలా ?
అందరి క్షేమంకోసం వీడ్కోలు ఆనందదాయకంగా పలకవచ్చు
ఆ మాటకొస్తే ప్రయాణీకులు కానివారు కంపార్ట్‌మెంట్సులోనికి ప్రవేశించి అందరికీ అసౌకర్యం కలిగించడం నిషిద్ధం.
మీ మిత్రులూ తదితర ప్రయాణీకులంతా కాందిగా, సుఖంగా ప్రయాణం కొనసాగించడానికి మరి చ. తప్పక నియమాలను పాటించే మీ సహకారం మాకు కావాలి.
సదా మీ సేవలో
INDIAN RAILWAYS
ఆగ్నేయ రైల్వే
PRESSMAN-SER-I-TEL

ఎలుకల సంహారోద్యమంపై శాసనసభలో అరగంట చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 5 : రాష్ట్ర శాసన సభలో సోమవారం వాడు వంటలకు సమ్మం కలుగచేసే ఎలుకల సంహారాన్ని గూర్చి అరగంటసేపు ఆసక్తిదాయకమైన చర్చ జరిగింది. మంత్రి శ్రీ జి. వి. కేశవులు ప్రవేశంలోని మందు వందల కోట్ల ఎలుకల్లో సమగ్రదేశంలో 28 కోట్లు ఉన్నవని, 15 శాతం ఆహార ధాన్యాలకు, అవి నష్టం కలిగిస్తున్నవని, ఇళ్లలో 2శాతం శాతం నష్టం, పొలాల్లో పదిశాతం నష్టం కలుగ జేస్తున్నట్లవుతుందని. 12 లక్షల టన్నుల దాకా అవి నష్టం చేస్తున్నవట.

శ్రీ కేశవులు అన్నారు: "1976 సెప్టెంబరు నుంచి ఎలుకల సంహారానికి మనం కేంద్రం సహకారంతో ఒక పథకం అమలు చేస్తున్నాం. 75 శాతం ఖర్చు కేంద్రమిస్తే, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వమూ భరిస్తోంది. రాష్ట్రంలో 14 జిల్లాల్లోని 150 గ్రామాల్లో ఎలుకల సంహార ఉద్యమం ప్రారంభమైనది. ప్రయోగంగా అన్నిచోట్లా దాన్ని అమలు చేస్తాం. అంటే 12 కోట్ల రూపాయల వ్యయం తగ్గుతుందన్నమాట. కేంద్ర ప్రభుత్వం గూడా పోలియో ఇంజెక్షన్ ఒక వ్యక్తిగతం పెట్టింది.

"మామూలు జనాభాకు అయితే రెట్టింపు ఎలుకలు ఉన్నవి. వాటికి కుటుంబ నియంత్రణ లేదు. ఎలుక సంతాన వర్ధక జంతువు. రెండు ఎలుకలు ఏటా పెంపొందుతే 2గా సంతానాన్ని కలుగుతాయి. కొన్నిచోట్ల మూడు వేలదాకాగూడా పిల్లల్ని పెడతాయట. అందుకు మైక్రోబుతో యుద్ధం నిర్వహించ గలము. ఎలుకలను చంపడంలో రైతులకు కొంత ఖర్చు ఇస్తాం. మా ఉద్యమంలో 2 లక్షల 21 వేలు మేము 16 లక్షల, 14వేల కేంద్ర వ్యవస్థ, ఎలుకలను చంపినట్టు లెక్కలు చెబుతున్నారు. 25 కోట్లలో 25 లక్షలు ఎంత? మనకు 180 కోట్ల రూపాయలు నష్టం వస్తోంది. బోనులో నిప్పుపోసి చంపడం, కలుగులోకి విషవాయువు పంపి చంపడం, రెండు పద్ధతులు. ఫిలిప్పీన్స్ దీవుల్లో ఎలుకలను చంపి తోకలు తెచ్చిన వారికి రెండు పైసలు ఇచ్చేవారు. అందాల పోటీల తోకలు తెస్తే బహుమతులు వస్తాయి. ఎలుకల సంహారానికి వెళ్లూరు జిల్లాలో యానాదులను ఉపయోగిస్తున్నారు. మన దగ్గర ఎలుకల్ని పాతిక ముప్పయి పైసలు అవుతోంది. 50 పైసల దాపున అంటే 12కోట్ల రూపాయల దాకా ఖర్చుచేసే పథకాన్ని ఆలోచిస్తున్నవి. మనం చెయ్యవలసినది చాలా ఉన్నది

శ్రీ సి. వి. కె. రావు ఎలుక సత్వాంతర్యాదిగా ఉన్నదనీ శాసన సభ్యుల మందుల పీక వరుగొత్తడం, గ్రంథాలయాల్లో పుస్తకాలు కొట్టి వెయ్యడం గూడా చేస్తుందనీ, వాటిని రంపకానికి కేటాయించిన ద్రవ్యం సద్వినియోగం గావాలన్నారు. శ్రీ మందుపాటి నాగిరెడ్డి అయితు వందల కోట్ల రూపాయల వంటలకు నష్టం చేసే ఎలుకలను చంపడంలో రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు రైతులకు పంటల రక్షణలో తోడ్పడాలన్నారు. శ్రీ జి. దామోదర్‌రావు ఎలుకలు తినేవాళ్లను ఉపయోగించు కోవాలన్నారు. శ్రీ విశ్వంభరరావు వెంకట రత్నం గారి శ్రీంద వందికొక్కులు చేపే నష్టంమాట ఏమన్నారు. శ్రీ వంకా సత్యనారాయణ వందికొక్కుల మాంసం మంచిదని ఎలుకమాంసం అతి సూక్ష్మ వ్యాధి చికిత్సకు అవుపడ నని దాన్నిగూర్చి పరిశోధన చేయించాలన్నారు. సమాజంలో పిల్లలులేని వారు చాలా మంది ఉన్నారనీ వారికి నాటి మాంసం ఇస్తే సంతానం కలుగుతుందేమో చూడాలన్నారు. రైతులకు జరిగే నష్టాన్ని అరికట్టాలన్నారు.

మంత్రి శ్రీ జి. వి. కేశవులు, వంటలు, పున్నాలే గాక, ఇట్టలు గూడా ఎలకలు కొట్టి నష్టం కలిగిస్తాయన్నారు. వందికొక్కులు ప్రభుత్వంలో ఉన్నాయని ఎవరో ఒక సభ్యుడనగా మంత్రి అన్నిపార్టీలలోఉన్నాయని ఎదురు విసిరారు. రైతులకు మందులు ఉచితంగా ఇవ్వాలనే మందుపాటి వారి సూచన పరిశీలన యోగ్యమన్నారు. ఈ కార్యక్రమ పరిశీలన సంఘంలో వ్యవసాయ, ఆరోగ్యశాఖ కార్యదర్శులు వున్నారనీ, ఎలుకలు, వందికొక్కుల మాంసాలేగాక గాక పాములు, ఎలుకలు, కప్పలు తినే దేశాలు కూడా వున్నవని వాటి పోషక లక్షణాలు పరిశీలించ గలవన్నారు.

రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం బిల్లుకు జహీరాబాద్‌లో నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ నవరణ బిల్లుకు రాష్ట్ర శాసన సభ వారు సోమవారం ఆమోదం తెలియచేశారు.

ఇంచంపల్లి ప్రాజెక్టు దర్యాప్తుకు ద్రవ్యం మంజూరు

హైదరాబాద్, ఏప్రిల్ 5: గోదావరిపై ఇంచంపల్లి ప్రాజెక్టు దర్యాప్తుకు విద్యుత్‌మండలి గత నవంబరు దాకా పెట్టిన రెండులక్షల రూపాయల ఖర్చుకు శాసన సభవారు ఆమోదం తెలిపారు. ప్రభుత్వం ఈ ద్రవ్యాన్ని వారికివ్వాలని విద్యుత్ శాఖామంత్రి శ్రీ జి. రాజారాం తెచ్చిన అధికార ప్రతిపాదనకు సభ వారు అంగీకరించారు.

దున్నపోతుకు జైలు శిక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 5 : అరుగేళ్లుగా ఒక దున్నపోతు. ఎవరికో పాడిచింది. పాడిచిన వ్యక్తి ప్రాణాలు పోయాయి. ఆ దున్నపోతుకు అయిదేళ్ళు జైలు శిక్ష పడింది.

జైల్లో చేశారు. జైలు అధికారులు ఆ దున్నపోతును అప్యాయంగా చూశారు. కడుపు నిండా మేత పెట్టారు. ఐదేళ్ళు పూర్తయ్యేదాకా దున్నపోతు జైలు హాలు వదలాలనికి బాగా అలవాటు పడిపోయింది.

శిక్ష ముగిశాక యజమానిని ఆ దున్నపోతును తీసుకు వెళ్ళడానికి పన్నారు. అయితే అది ఆవిడతో వెళ్ళడానికి నిరాకరించింది. చివరికి జైలు అధికారులు దున్నపోతును ఆ యజమాని నించి కొనుక్కున్నారు.

ఇది కథకాదు. జోకు అసలే కాదు—అని నిన్నన రచయితల సంఘం కార్యదర్శి రమణా రెడ్డి చెప్పారు.

ఇది నిజంగా జరిగిన సంఘటనేట.

ఆ దున్నపోతు కూడా తమలో పాటు చందల్‌గూడా జైల్లో శిక్ష అనుభవించిందని ఇప్పుడు కూడా అక్కడే వున్నదని ఆయన చెప్పారు.



అలూరు తాలూకా కమ్మరచేడు గ్రామసభలో జనతా పార్టీ విజయముకు పురస్కరించుకొని జరిపిన పూరేగింపు. శ్రీ జి. తిమ్మారెడ్డి, శ్రీ జి. చంద్రశేఖరరెడ్డి నాయకత్వం వహించారు.

జైలులో విరసం నాయకుల అనుభవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 5 : విప్లవకవులు అణచివేత విధానాలు అర్థి చేయజాలవని ఇటీవలి సంఘటనలు రుజువు చేశాయని, విప్లవ రచయితల సంఘం తన కార్యక్రమాన్ని మునుముందు వలెనే భవిష్యత్తు కూడా కొనసాగించగలదని ఆ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ శ. వి. రమణారెడ్డి ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈమధ్యనే జైలు నించి విడుదలైన శ్రీ చెరబండరాజు, వరవరరావు, కాళీపతి, రంగనాథ్ ప్రభృతులు కూడా ఈ పత్రికా గోష్ఠిలో పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం అరెస్టయిన నాటి నుంచి జైలులో తాము, తమ సహచరులు పడ్డ బాధలను శ్రీ రమణారెడ్డి, ఆయన సహచరులు వివరించారు.

జైళ్లలో తమను కాకపోయినా తమ సహచరు లనేకమందిని అమానుషమైన హింసలకు గురి చేయడం జరిగిందని, దాదాపు ఏడు నెలల పాటు భార్యాబిడ్డలను కూడా చూడటానికి వీలులేని దుర్భరమైన పరిస్థితిలో తమను వుంచారని రమణారెడ్డి చెప్పారు.

ఏ రాజకీయ పక్షంతో సంబంధంలేని పూర్తిగా చట్టానికి లోబడి నడుచుకునే తమను కరడు గట్టిన నక్సలైట్లుగా అభివర్ణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

జైల్లో గురైన చిత్రహింసల వల్ల చెరబండరాజు జ్ఞాపక శక్తిని కోల్పోయాడు. ఉస్మానియా అనువత్రి వైద్యులు అతనికి చికిత్స ఇవ్వవలసిన అవసరాన్ని గురించి చెప్పారు. అయినా అతన్ని పెరోల్‌పై విడుదల చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిరాకరించింది. తీవ్రవాది వెంకయ్య అనే మరో నిర్బంధితుడి తల్లి చనిపోయింది. అతను ఒక్కడే కొడుకు.

అయినా అతన్ని పెరోల్ మీద విడుదల చేయలేదు. ఇలాంటివి ఎన్నో. కాళీపతిని ఒక పోలీసు కానిస్టేబులు కొట్టాడు. రంగనాథాన్ని చిత్రహింస చేశారు. జ్ఞానేశ్వర్ గంటి ప్రసాదం ఇంకా జైళ్ళలోనే మగ్గిపోతున్నారు." అని శారాయణరెడ్డి ఆవేదనతో చెప్పారు.

ప్రజాస్వామ్య హక్కులలోను, భావప్రకటన స్వాతంత్ర్యంలోనూ ప్రవేశించే హక్కులలోనూ శ్రీ రమణారెడ్డి అపారమైన విశ్వాసాన్ని వ్యక్తం చేసినప్పటికీ ఏదో మాట్లాడబోయిన చెరబండరాజును కేస్ క్లోజ్ అనడం, ఏదో ప్రశ్న వేసిన విశేషరిని, 'మీకు ఏమీ తెలియదు' నేను పాలిటిక్స్‌లో లెక్చరర్నే అంటూ తూలనాడటం చూస్తే 20 నెలలు జైలులో గడపటంమూలాన ఆయనకు కోపం ఎక్కువైనదేమోనని అనిపించింది.

విరసం భవిష్యత్ కార్యక్రమం గురించి చెపుతూ, త్వరలోనే సర్వసభ్య సమావేశం జరుగుతుందని అందులో దీని గురించి నిర్ణయం చేస్తామని తెలిపారు.

సిద్ధాంత రీత్యా తాము మార్క్సిస్టులను, ప్రజాస్వామ్య శక్తులకు తాము అండగా నిలుస్తామని ఆయన చెప్పారు. విరసం ఎరుపు తెచ్చుకున్న పాశ్చాత్య ఆలోచనా సరళిని ప్రతిఘటిస్తుందని, ప్రజలలో శాస్త్రీయమైన ఆలోచనా సరళిని హేతుబద్ధమైన భిన్నాభిప్రాయాన్ని పెంపొందించడానికి పాటు పడుతుందని ఆయన చెప్పారు.

ఇందిరాగాంధీనాయకత్వంలో యువజన కాంగ్రెస్ విశ్వాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: శ్రీమతి గాంధీ నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ 24 మంది యువజన కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, హర్యానా, బీహార్, రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, కర్ణాటక, మణిపూర్, త్రిపుర హిమాచల్ ప్రదేశ్, జమ్మూ—కాశ్మీర్, గుజరాత్, పండిచేరి, ఒరిస్సా తమిళనాడు, విభాగాల అధ్యక్షులు వున్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ జనార్దన్‌సింగ్ ఘెలాట్ ఎన్నిక కావటం చాలా సాధారణంగా ఏకగ్రీవంగా జరిగిపోయిందని, అందువల్ల పార్టీ చెక్కు చెదర కుండా పుండన్న విషయం విదితమైందనీ వారు అన్నారు. పార్టీలో గల ఈ సమైక్యతను దెబ్బతీయటానికి నిన్న వ్రహ వాదులైన రాజకీయ నాయకులు చేసే ప్రయత్నాలను ఎంత మాత్రం సహించేది లేదని వారు అన్నారు.

దేశంలో యువజన కాంగ్రెస్ ఉద్యమాన్ని బలపిన పరచటానికి పార్టీలోను, వెలువల జరుగుతున్న ప్రయత్నాలను విదరించటానికి తీవ్ర పోరాటం సాధించ గలమని కూడ వారు ప్రకటించారు.

శ్రీ ఘెలాట్ ఒరిస్సా విభాగం అధ్యక్షుడు శ్రీ రామచంద్రరాత్‌ను ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

'ప్రాంతీయ భేదం సమంజసంగాదు'

హైదరాబాద్, ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ అవతరించి నప్పటినుంచి ఇప్పటివరకు ముల్కి నిబంధనల నుండి మినహాయించిన ఆంధ్రఉద్యోగుల సంఖ్య ఎంతఅని శ్రీమతి ఈశ్వరీబాలు అడిగిన ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుఇచ్చిన వ్రాతపూర్వక సమాధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులను ఆంధ్ర, తెలంగాణా ప్రాంతం వారిగా పరిగణించడం సమంజసం గాదని తెలియ జేశారు.

మిత్రదేశాలతో సామాజిక సంబంధాల పటిష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: భారతదేశం తన మిత్ర దేశాలన్నిటితో ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలతో సామాజిక సంబంధాలను పటిష్టం చేసుకుంటుందని విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి తెల్పారు.

వికృతి సంవత్సరం 2034 ప్రారంభమైన సందర్భంగా సాంస్కృతిక సంస్థ "భాషా భారతి" ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ, మొరటి కాంగ్రెసు ప్రభుత్వం సామాజిక సంబంధాలను పటిష్టం చేసుకోవడం గురించి బోధలు మాత్రమే చేసిందని, వాటి వెన్నుడూ ఆచరణలో పెట్టలేదని చెప్పారు.

సామాజిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో భారతీయ భాషలకు కల భూమికను గురించి ఆయన పొడ్కి చెప్పారు. భారతీయ భాషలన్నిటికీ ప్రోత్సాహం ఇవ్వడం క్రొత్త ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రచారశాఖ మంత్రి శ్రీ ఎల్.కె. అద్వాని ఒక సూచనను విడుదల చేశారు. భారతీయ భాషల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ఎట్టి లోపం చేయదని ఆయన పోయిన ఇచ్చారు.

భారతీయ భాషలకు సముచిత స్థానం ఇవ్వబడుతుందని, ఎన్నికలలో జనతాకు లభించినవిజయం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాన్ని ఇచ్చిందని ఆయన తెల్పారు.

దేశంలో హిందీని అభివృద్ధి పరచాల్సి ఉన్నదని, హిందీ ఎవరినీదాటి బలవంతంగా రుద్దడం ఉండదని, హిందీ ఉచ్చారణ తీరు భాషగా వాడుక చేయబడుతున్నదని పేర్కొంటూ తెలియజేశారు.

హిందీ అనుకూలురు సంస్కృతం కాక కనీసం ఒక భారతీయ భాషను నేర్చుకోవడం మంచిదని ఆయన సూచించారు.

లోక్‌సభలో జనతాపార్టీ సాధించిన విజయాన్ని 'శాంతియుత విప్లవం' అని ఆయన అభివర్ణించారు. దేశంలో ప్రజాస్వామ్యం యొక్క వేళ్ళు బాగా లోతుకు తన్నుకుపోయాయని, ప్రజలు నిన్నటి నిరాశం, నియంతృత్వపోకడలను తలవొగ్గ లేని ఆయన చెప్పారు.

అత్యవసర పరిస్థితి కాలంలో చేపట్టిన లోపాలు భారత్‌లో మళ్ళీ పొరపాటు తలెత్తకుండా ప్రభుత్వం తన్నుకు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు.

దేశంలో ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి ప్రభుత్వం చేస్తున్నంత తక్కువగా లేదని, ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి వివిధ కార్యక్రమాలు అమలులో ప్రభుత్వంలో పనికరిం దాలి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



అంధ్రప్రదేశ్ అంతటా స్టాకిస్టులు కావలెను

హీరోయిన్ 77 వేళ్ళు!

ప్రేక్షకులందరికీ నమస్కారములు! మొన్న అంతులేని కథ, నిన్న సిరిసిరిమువ్వ, నేడు సీతారామవనవాసము... మీ ఆదరణ అధికంగా అందుకున్న చిత్రాలు! సీతాదేవిగా నేను బాగా ఒప్పించానని మీరందరూ చెప్తూవుంటే నాకెంతో ఆనందంగా వుంది! అయితే నాకు ఇంతటి ఆదరణ లభించడానికి కారకులు దర్శకులు! వారికి నేను ఋణపడి వుంటాను. 1977లో ఉత్తమ నటిగా ఆంధ్రపత్రిక, లేపాక్షి బహుమతులు అందుకున్నానంటే... అందుకు మీ ఆశీస్సులే కారణం! సీతగా నటించడం నా అదృష్టం! సెలవు!!
మీ జయప్రద

సి.వి.ఆర్. పిక్చర్స్‌వారి...
మనక చూడండి! సీతారామ వనవాసము
కలర్
7-4-775 తేదీ రాత్రి 7-30 గం.లకు ఆకాశవాణి హైద్రాబాద్, విజయవాడ, వివిధ భారతి కేంద్రాలలోనూ ప్రసారమవుతుంది. ప్రత్యేక కథనాలు కార్యక్రమం వినండి.
— జగపతి



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992 & 35867.